PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 241 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- బుధవారం 26 ఆగస్టు 2026

### సైనికుడి భూమి కబ్జాపై చర్యలు తీసుకోవాలి




### కాకతీయ ప్రభుత్వ కళాశాలలో రెండు రోజుల IBM SkillsBuild శిక్షణా కార్యక్రమం ముగింపు..






# త్వరత్వరగా మూసీ భూసేకరణ

- న్యాయపరమైన చిక్కులు లేకుండా నిర్వహణ
- అధికారుకు సిఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్,ఆగష్టు25(పిసిడబ్ల్యూ న్యూస్):** మూసీ ప్రాజెక్ట్ కోసం భూ సేకరణను వేగవంతం చేయాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ల్యాండ్ పూలింగ్‌పైన స్పష్టమైన విధానం రూపొందించు కోవాలన్నారు. మూసీ ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూముల

మిగతా2లో...

## శాసన వ్యవస్థలో కమిటీలకు
# ఎంతో ప్రాధాన్యత

● సూచనలు, సలహాల్లో కమిటీలదే కీలక భూమిక ● పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చూడాలి ● శాసనమండలి కమిటీల సమావేశంలో గుత్తా, గడ్డం, ప్రసాద్‌ల సూచన




**హైదరాబాద్,ఆగష్టు25(పిసిడబ్ల్యూ న్యూస్):** శాసన వ్యవస్థలో కమిటీలకు ఎంతో ప్రాధాన్యత ఉన్నది. ప్రజల సమస్యలను లోతుగా అధ్యయనం చేసి, వాటి పరిష్కారానికి ప్రభుత్వానికి అవసరమైన సూచనలు, సిఫారసులు చేయడంలో కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో షెడ్యూల్ తెగల వారికి సబ్సిడీ పథకాలు అమలు కాక లబ్ధిదారులు నేటికీ సబ్సిడీ పేపర్లను పట్టుకొని తిరుగుతున్నారు. అలాంటి

మిగతా2లో...



## ఏడాదిలో దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేయడమే లక్ష్యం

- స్పష్టమైన కార్యాచరణతో పనులు వేగవంతం చేయాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**హైదరాబాద్,ఆగష్టు25(పిసిడబ్ల్యూ న్యూస్):** దేవాదుల ప్రాజెక్టును ఏడాదిలోగా వందశాతం పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం నాడు జలసౌధలో దేవాదుల ప్రాజెక్టు పై జరిగిన మిగతా2లో...

## తెలుగు రాష్ట్రాల మధ్య
# రహదారి అభివృద్ధి

రూ.840.41 కోట్లతో విస్తరణకు కేంద్రం ఆమోదం
కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి




# వనమహోత్సవ లక్ష్యాన్ని చేరుకోవాలి

- నాటిన ప్రతి మొక్కను రక్షించుకోవాలి
- ప్రతి ఒక్కరికి పని కల్పించి ఆదుకోవాలి
- అధికారులను ఆదేశించిన మంత్రి సీతక్క




## సీజనల్ వ్యాధులపై
# దృష్టి పెట్టండి

● వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి ● ఎల్‌నినో ప్రభావంతో పంటల మార్పిడి జరగాలి ● నీట్ పరీక్ష పక్కాగా జరిగేలా చర్యలు ● కలెక్టర్లకు సిఎస్ సంజయ్ జాజు దిశానిర్దేశం




## విద్యార్థుల జీవితాలతో
# ఆటలొద్దు

- ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి
- సిఎం రేవంత్‌కు బాధ్యతారాహిత్యం కూడదు
- బిజెపి సభలో ఎంపి ఈటలె రాజేందర్ విమర్శలు
- స్వల్పంగా దెబ్బతిన్న రామచంద్ర రావు ఆరోగ్యం



**హైదరాబాద్,ఆగష్టు25(పిసిడబ్ల్యూ న్యూస్):** 20 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడొద్దని అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి అంటే అర్థం ఏంటో తెలుసా అని ప్రశ్నించారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల గురించి ఆలోచించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిదేనని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. 'ఫీజు బకాయి – భాజపా లడాయి' పేరుతో మిగతా2లో...

## సిఎం రేవంత్ యూఎస్ పర్యటనపై
# వివరణ ఇవ్వాలి

ఎందుకు అమెరికా పర్యటనో వివరంగా చెప్పాలి
మేయర్ మమ్దానీని ఎందుకు కలవాలనుకున్నారో చెప్పాలి
నిబంధనల మేరకే కేంద్ర విదేశాంగశాఖ నిర్ణయాలు
కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టీకరణ




**న్యూఢిల్లీ,ఆగష్టు25(పిసిడబ్ల్యూ న్యూస్):**అమెరికా పర్యటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్లారిటీ ఇవ్వాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. రాజకీయ కారణాలతోనే తన యూఎస్ పర్యటనను కేంద్రం అడ్డుకుందంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కిషన్ రెడ్డి తోసిపుచ్చారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఢిల్లీలో ఆయన స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు అర్థరహితం అని కొట్టిపారేశారు.

మిగతా2లో...



## 22ఎ భూములపై సిట్టింగ్ జడ్జితో విచారణ

పొంగులేటిని వెంటనే బర్తర్ఫ్ చేయాలి
అసెంబ్లీలో ఈ అంశంపై సర్కార్‌ను నిలదీస్తాం
బిఆర్ఎస్ నేత హరీశ్ రావు డిమాండ్

**హైదరాబాద్,ఆగష్టు25(పిసిడబ్ల్యూ న్యూస్):** మొత్తం 22ఎ నిషేధిత భూముల అక్రమాలపై తక్షణమే హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, అసలు ఈ భూములను ఎవరు నిషేధిత జాబితాలో పెట్టమన్నారో నిజాలు బయటపడాలని బిఆర్ఎస్ నేత హరీశ్ రావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే ఈ వ్యవహారంపై శ్వేతపత్రం విడుదల చేయాలని, నిషేధిత జాబితాను వెబ్‌సైట్‌లో

మిగతా2లో...

## వారిపై చర్యలు ఉంటాయి: మల్లు రవి



**హైదరాబాద్ ఆగష్టు25 (పిసిడబ్ల్యూ న్యూస్):** మంత్రి కొండా సురేఖ, చిన్నారెడ్డిపై పూర్తి అంశాలతో నివేదికను పొందు పరిచి టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌కు అందజేశామని క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి స్పష్టం చేశారు. దీనిని పార్టీ రాష్ట్ర వ్యవహారాల

మిగతా2లో...

# శాసన వ్యవస్థలో కమిటీలకు ఎంతో ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితి రాకుండా చూడాల్సిన బాధ్యత కమిటీ ఛైర్మన్ మరియు సభ్యులపైన ఉన్నదన్నారు. గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కమిటీలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

సంక్షేమ పథకాల అమలులో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కార మార్గాలను సూచించాలి. కమిటీల సభ్యులు ప్రజల నుంచి వచ్చే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... లెజిస్లేటివ్ కమిటీలు ప్రభుత్వం మరియు ప్రజల మధ్య ఒక ముఖ్యమైన వారధిగా పని చేయాలన్నారు. తద్వారా పథకాల అమలులో ప్రభుత్వం మెరుగైన ఫలితాలు సాధించేందుకు మరియు ప్రజలకు పథకాలు మరింతగా చేరువయ్యేందుకు ఉపయోగపడుతుంది. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 10.45 శాతం మంది ఉన్న షెడ్యూల్డ్ తెగల జీవన పరిస్థితులను అధ్యయనం చేయడం, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల అమలు తీరును సమీక్షించడం, లోటుపాట్లను గుర్తించడం, వారి సమగ్ర అభివృద్ధికి అవసరమైన సూచనలను ప్రభుత్వానికి అందించడం ఈ షెడ్యూల్ తెగల సంక్షేమ కమిటీ ప్రధాన కర్తవ్యం అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం మరియు సమ్మిళిత అభివృద్ధి అనే ఆదర్శాల పట్ల మనందరి సమిష్టి నిబద్ధతకు వెనుకబడిన తరగతుల సంక్షేమ కమిటి ప్రతీక. కమిటీలు ప్రజల అవసరాలను అర్థం చేసుకుని, అర్థవంతమైన సిఫార్సుల ద్వారా వారి జీవన నాణ్యతను మెరుగుపరచడానికి దోహదపడాలి.

మహిళల భద్రత మరియు ఆర్థిక సాధికారతకు సంబంధించిన పథకాలు, శిశు సంక్షేమ సంస్థలు మరియు అంగన్వాడీల పనితీరు, దివ్యాంగులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు, అలాగే వయోవృద్ధులకు అందుబాటులో ఉన్న జీవన పరిస్థితులు మరియు ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలపై కమిటీ ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. శాసన వ్యవహారాల శాఖా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... శాసనమండలి సంయుక్త కమిటీలు అత్యంత ప్రభావితమైనవి. బలహీన వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ఈ సంయుక్త కమిటీ సూచనలు, సలహాలు ఉపయోగపడుతాయి. క్షేత్ర స్థాయిలోని సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారాలతో ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం ద్వారా పరిష్కరించవచ్చు. జనాభాలో సగభాగంగా ఉన్న మహిళల సాధికారత కోసం ఈ కమిటీ ఇచ్చే సలహాలు, సూచనలు ప్రభుత్వానికి ఎంతో ముఖ్యమైనవి. అదేవిధంగా శిశువులు, దివ్యాంగులు, వృద్ధుల రక్షణ, సంరక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై కూడా కమిటీ రిపోర్టులు ఎంతో విలువైనవన్నారు. శాసన పరిషత్ సమావేశ మందిరంలో ఈరోజు జరిగిన శాసనమండలి (లెజిస్లేచర్) షెడ్యుల్ తెగల సంక్షేమ కమిటీ, వెనుకబడిన వర్గాల సంక్షేమ కమిటీ మరియు మహిళా, శిశు, వృద్ధుల సంక్షేమ కమిటీల ప్రారంభ సమావేశానికి శాసన పరిషత్ ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసన వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ హజాచరయ్యారు. వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ పాయం వెంకటేశ్వర్లు, సభ్యులు డాక్టర్ మురళీ నాయక్, రాందాస్ మాలోతు, కోవా లక్ష్మి, అనీల్ జాదవ్, తెల్లం వెంకట్రావు, శ్రీపాల్ రెడ్డి పింగళి బిసి వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, సభ్యులు ఆర్. భూపతి రెడ్డి, చింతా ప్రభాకర్, శ్రీ గణెళిష్, రామారావు పవార్, యల్ రమణ, తీన్మార్ మల్లన్న.లు హాజరయ్యారు. మహిళా, శిశు, దివ్యాంగులు, వృద్ధుల వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ చిట్టెం పర్ణికా రెడ్డి, సభ్యులు మట్టా రాగమయి, కోవా లక్ష్మి, వాణీ దేవి. శాసన పరిషత్ కార్యదర్శి డా. వి నరసింహా చార్యులు, శాసనసభ కార్యదర్శి రేండ్ల తిరుపతిలు కూడా హాజరయ్యారు. ముందుగా నూతన కమిటీ ఛైర్మన్లకు, సభ్యులకు పుష్ప గుచ్ఛాలతో అభినందనలు తెలిపిన ఛైర్మన్, స్పీకర్ గార్లు మరియు సెక్రటరీలు సమావేశాన్ని ప్రారంభించారు.

# 22ఎ భూములపై సిట్టింగ్ జడ్జితో విచారణ

(మొదటి పేజీ తరువాయి)

ఎందుకు బ్లాక్ చేశారో సమాధానం చెప్పాలని అన్నారు. ప్రజల భూములతో చెలగాటమాడుతున్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ముఖ్యమంత్రి తక్షణమే బర్తరఫ్ చేయాలని కోరారు. బాధితుల పక్షాన నిలబడి సెప్టెంబర్ 7న ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తెస్తామని, సభను స్తంభింపజేసి అయినా బాధితులకు న్యాయం జరిగేలా పోరాడతామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన తమ్ముడికి మాత్రం వందల కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను కట్టబెడతారని, సామాన్య ప్రజల ఆస్తులను మాత్రం 22ఎలో పెట్టి ఇబ్బందుల పాలు చేస్తారని హరీశ్ రావు విమర్శించారు. చివరికి అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్, సీఎం ఇల్లు కూడా 22ఎ నిషేధిత జాబితాలోనే ఉన్నాయంటే ఈ ప్రభుత్వ పనితీరు ఎంత అధ్వాన్నంగా ఉందో అర్థం చేసుకోవచ్చున్నారు.

రాష్ట్రంలో ఎక్కడ ప్రభుత్వ భూములున్నా హెచ్‌ఎండీఏ, టీజీఐఐసీ, హౌసింగ్ బోర్డు భూములతో పాటు పిల్లలు ఆడుకునే వెయ్యి గజాల పార్కును కూడా రేవంత్ రెడ్డి అమ్మకానికి పెట్టారని, ఇలా అమ్ముకుంటూ పోతే రేపు బడికి, గుడికి, చివరకు స్మశాన వాటికకు కూడా భూమి మిగలదని ధ్వజమెత్తారు. కమీషన్ల కక్కుర్తి కోసమే సామాన్య ప్రజల ఆస్తులను ప్రభుత్వం నిషేధిత జాబితాలోకి నెట్టిందని బీఆర్ఎస్ డిప్యూటీ ఎలోర్ లీడర్, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ ఎం.జే. గార్డెన్స్‌లో 22ఎ భూముల సమస్యలతో సతమతమవుతున్న బాధిత కుటుంబాల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, గోరేటి వెంకన్న తదితరులతో కలిసి బాధితుల ఆవేదనను స్వయంగా అడిగి తెలుసుకున్న హరీశ్ రావు, బీఆర్ఎస్ పార్టీ పక్షాన వారికి పూర్తి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై పదునైన విమర్శలు గుప్పించారు. 22ం కుట్ర వెనుక భారీ కమీషన్ల బాగోతం దాగి ఉందన్న ఆయన, ఈ అక్రమాల్లో ఏ-1గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏ-2గా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారని ఆరోపించారు. 50-50 కమీషన్ల కోసమే లక్షలాది మంది ప్రజలను నిద్రలేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. 98 శాతం భూములను 22ం జాబితా నుంచి తొలగించామని మంత్రి పొంగులేటి పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని, అదే నిజమైతే వందలాది మంది బాధితులు తమ గోడు వెళ్లబోసుకోవడానికి ఇక్కడికి ఎందుకు వస్తారని ప్రశ్నించారు.

# సీజనల్ వ్యాధులపై దృష్టి పెట్టండి

**హైదరాబాద్,ఆగష్టు25(పిసిడబ్ల్యూ న్యూస్):** సీజనల్ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలనిఅధికారులకు సీఎస్ సంజయ్ జాజు సూచించారు. వర్షాలు, వరదలు నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే స్పందించేలా జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సీజనల్ పరిస్థితులు, ప్రజలకు అవసరమైన సేవలు, నీట్ పీజీ ప్రవేశ పరీక్ష ఏర్పాటు తదితర అంశాలపై కలెక్టర్లతో ఆయన సమీక్షించారు. ఆయా అంశాలపై చేపడుతున్న చర్యలను కలెక్టర్లను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఇక నీట్ పీజీ ప్రవేశ పరీక్ష నిర్వహణకు సంబంధించి జిల్లాల్లో చేపట్టాల్సిన ఏర్పాట్లపై సీఎస్ ప్రత్యేకంగా సమీక్షించారు. పరీక్షా కేంద్రాల వద్ద మౌలిక వసతులు, భద్రత, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం, రవాణా తదితరత అంశాలపై అధికారులతో సమన్వయం చేసుకుని పని చేయాలని సూచించారు. ఈ ప్రవేశపరీక్షను ప్రశాంతంగా నిర్వహించేందుకు ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్లను సీఎస్ సంజయ్ జాజు ఆదేశించారు. ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో పంట మార్పిడి విధానాలపై రైతులను మరింత చైతన్యపరిచి వ్యవసాయసాగుకు అనుసరించాల్సిన నూతన విధానాలపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. జిల్లాల వారీగా సీజనల్ పరిస్థితులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకుంటున్న ముందస్తు చర్యలపై సీఎస్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వాతావరణ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. పంటల వైవిధ్యీకరణ (క్రాప్ డైవర్సిఫికేషన్) అవసరాన్ని చెబుతూ, తక్కువ నీటి అవసరం ఉండే, ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుకూలమైన పంటలను సాగు చేసేలా రైతులకు నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు.

# విద్యార్థుల జీవితాలతో ఆటలొద్దు

(మొదటి పేజీ తరువాయి)

భాజపా చేపట్టిన కార్యక్రమంలో ఈటల పాల్గొని మాట్లాడారు. సీఎం ఒకసారి రాష్ట్రంలోని విద్యార్థుల పరిస్థితి గురించి ఆలోచించాలన్నారు. 20లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును కాపాడే బాధ్యతను భాజపా తీసుకుందని పేర్కొన్నారు. 'నా విద్యార్థులు, నా యువత క్వాలిటీగా ఉండాలి.. ఆరోగ్యవంతులుగా ఉండాలి' అని కలలు కంటున్న నాయకుడు నరేంద్ర మోదీ అని వివరించారు.

పేద తల్లిదండ్రుల పిల్లలు కూడా గొప్పగా చదువుకొని డాక్టర్లు, ఇంజనీర్లు, అడ్వకేట్లు, ఉన్నతాధికారులు కావాలని కలలు కంటున్నారని, అదే నిజమైన తెలంగాణ అభివృద్ధిగా పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం రామచందర్ రావు చేస్తున్న ఈ 48 గంటల దీక్షకు బీజేపీ అండగా ఉందన్నారు.

ఫీజుల బకాయిలు చెల్లించే వరకు.. తెలంగాణ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు భాజపా పోరాటం కొనసాగుతుందని తెలిపారు. నిరాహార దీక్ష చేస్తున్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అస్వస్థతకు గురయ్యారు. రామచందర్ రావును పరీక్షించిన వైద్యులు.. బీపీ 90/60గా ఉన్నట్లు తెలిపారు.'ఫీజు బకాయి-భాజపా లడాయి' పేరుతో భాజపా నేతలు రెండో రోజు నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. రామచందర్ రావు దీక్షకు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు కాటిపల్లి వెంకట రమణారెడ్డి, పాయల్ శంకర్, రామారావు పటేల్ పలువురు భాజపా నేతలు మద్దతు తెలిపారు.

# సీఎం రేవంత్ యూఎస్ పర్యటనపై వివరణ ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

అనుమతులు లేకుండా ఎందుకు విదేశీ పర్యటనకు వెళ్లారంటూ తెలంగాణ సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి.. స్థాయికి తగినట్లుగా ఈ పర్యటన లేదని తెలిపారు.ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనపై తాము కొత్తగా నిబంధనలు పెట్టలేదని గుర్తు చేశారు. స్వాతంత్య్రం నుంచి ఉన్న నిబంధనలే తాము అమలు చేశామని స్పష్టం చేశారు.

ఇది సాధారణ పక్రియ.. ఇందులో రాజకీయాలకు తావు లేదన్నారు. భారత్‌పై విషం చిమ్మే వ్యక్తి న్యూయార్క్ మేయర్ మామ్దానీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ కానున్నారంటూ వార్తలు వచ్చాయని వివరించారు. ప్రధాని మోదీని టెర్రరిస్ట్ అని న్యూయార్క్ మేయర్ వ్యాఖ్యానించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

మామ్దానీను ఎందుకు కలుస్తున్నారో.. సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.గతంలో తన విదేశీ పర్యటనను కూడా కేంద్ర విదేశాంగ శాఖ నిరాకరించిందని కిషన్ రెడ్డి తెలిపారు. మన దేశ ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని విదేశాంగ శాఖ ఈ నిర్ణయం తీసుకుందని అభిప్రాయపడ్డారు.

గుజరాత్ సీఎంకు యూఎస్ పర్యటనకు అనుమతి ఇచ్చి.. తమకు అనుమతి ఇవ్వలేదని సీఎం రేవంత్ వాదించడం వితండవాదమని పేర్కొన్నారు. నరేంద్ర మోదీ సీఎంగా ఉన్నప్పుడు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన విదేశీ పర్యటనను నిరాకరించిందని చెప్పారు. అయితే సీఎం రేవంత్ రెడ్డికి హార్వర్డ్ బిజినెస్ కోర్సు చదివేందుకు కేంద్రం అనుమతి ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనలను కూడా గతంలో రద్దు చేసిందని చెప్పారు.

కుల గణన అంశంలో తెలంగాణ ప్రభుత్వం ఫెయిల్యూర్ అయిందని తెలిపారు. హైదరాబాద్‌లో 20 శాతం ఇళ్లలో కులగణన జరగలేదని వివరించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి కుల గణనపై అవగాహన లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు.

# తెలుగు రాష్ట్రాల మధ్య రహదారి అభివృద్ధి

**న్యూఢిల్లీ,ఆగష్టు25(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలుగు రాష్ట్రాలను కలిపే జాతీయ రహదారి 365బీబీ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బుట్టాయగూడెం-ఎల్ఎన్‌డీ పేట, పట్టిసీమ- కొవ్వూరు సెక్షన్ల మధ్య 45.09 కిలోమీటర్లతో రహదారి ఉన్నతీకరణ కోసం రూ.840.41 కోట్లతో కేంద్రం ఆమోదం తెలిపింది. ఈ మేరకు కేంద్ర రోడ్లు, రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఎక్స్ వేదికగా వెల్లడించారు. 45 కిలోమీటర్ల 2 లేన్ల జాతీయ రహదారికి ఇరువైపులా రోడ్లు నిర్మించనున్నట్లు గడ్కర్ తెలిపారు. ఈ రహదారి ఉన్నతీకరణతో పోలవరం ప్రాజెక్ట్, పరిసర గ్రామాలకు కనెక్టివిటీ పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాంతం పొగాకు, చెరకు, ఫామాయిల్ తోటలతో నిండి ఉంటుందని.. ఈ హైవే అభివృద్ధితో మౌలిక సదుపాయాలు మెరుగు అవుతాయన్నారు. పంటల రవాణా వేగంగా, సురక్షితంగా జరుగుతుందని చెప్పారు. పంట పొలాల నుంచి మార్కెట్‌కు అనుసంధానం పెరుగుతుందని, స్థానికంగా జీవనోపాధి మెరుగవుతుందని గడ్కరీ పేర్కొన్నారు. అప్‌గ్రేడ్ చేసిన జాతీయ రహదారితో తెలుగు రాష్ట్రాల మధ్య కనెక్టివిటీ పెరగడంతో పాటు, ఇరురాష్ట్రాల ప్రయాణికులకు, పర్యాటకులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నేపథ్యంలో భక్తులు సులభంగా ఘాట్ల వద్దకు చేరుకోవడానికి, పోలవరం ప్రాజెక్ట్ సందర్శించేందుకు వీలవుతుందన్నారు.

# వారిపై చర్యలు ఉంటాయి: మల్లు రవి

(మొదటి పేజీ తరువాయి)

ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌కు పంపారని తెలిపారు. మంగళవారం హైదరాబాద్ గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ..గత విషయాలను కూడా పరిగణలోకి తీసుకున్నామని వివరించారు. ఈ నివేదికను ఏఐసీసీ చీఫ్, పార్టీ జనరల్ సెక్రటరీకి కూడా పంపిస్తారని అన్నారు. కాంగ్రెస్ హై కమాండ్ ఆదేశాల మేరకు వారిపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.నాయకులు, క్యాడర్‌కు ఒక మెసేజ్ ఇవ్వాలని అనుకుంటున్నామని మల్లు రవి తెలిపారు. పార్టీపై నెగెటివ్ అభిప్రాయాన్ని కలిగించకుండా ఉండాలంటే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిందని అభిప్రాయపడ్డారు.

# త్వరత్వరగా మూసీ భూసేకరణ

(మొదటి పేజీ తరువాయి)

సేకరణ కోసం స్పష్టమైన విధానం తయారు చేసుకోవాలని సూచించారు. న్యాయపరమైన చిక్కులు రాకుండా చూడాలన్నారు. మూసీ ప్రాజెక్టు ఫేజ్ 2కి వీలైనంత త్వరగా టెండర్‌లను పిలవాలని తెలిపారు. ప్రాజెక్ట్‌లకు అతి తక్కువ వడ్డీకి వచ్చే రుణాలపైన మునిసిపల్ కమిషనర్‌లు దృష్టి సారించాలని సీఎం తెలిపారు. టీడీఆర్‌పై ప్రతి వారం సమీక్ష జరగాలని చెప్పారు. మంచిరేవుల ఓంకారేశ్వరస్వామి ఆలయం టెండర్లు తక్షణం పిలవాలని ఆదేశించారు. కొత్వాల్ గూడా బర్డ్ పార్క్‌కు మరింత ప్రచారం కల్పించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచనలు చేశారు. త్వరగా పనులు జరిగేలా చూడాలన్నారు. పనుల్లో ఆలస్యం తగదని, నిర్ణీత సమయంలోగా ప్రాజెక్టుల పూర్తికి ముందుకు సాగాలని అన్నారు. హెచ్‌ఆర్‌డి బోధి పెవిలియన్‌లో జరిగిన ఈ సమీక్షా సమావేశానికి సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, హెచ్‌ఎండిఎ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, మల్కాజ్‌గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, సైబరాబాద్ కమిషనర్ సృజన, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, మేడ్చల్ కలెక్టర్ మను చౌదరి, ఎంఆర్డీసీఎల్ ఎండీ ఈ.వి. నరసింహ రెడ్డి, ఎంఆర్డీసీఎల్ జేఎండీ గౌతమి, హాజరయ్యారు.

# ఏడాదిలో దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేయడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

సమీక్షలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రాజెక్టు పనులను ప్రారంభం నుంచి ముగింపు వరకు సమగ్రంగా సమీక్షించి, ఎక్కడ పనులు నిలిచిపోయాయి, అందుకు కారణాలేంటి.. వాటిని పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలేంటి అనే అంశాలను పాయింట్‌వారీగా గుర్తించాలని అధికారులను ఆదేశించారు. సమస్యను గుర్తించకుండా పనులు పూర్తవుతాయి అంటూ కాలయాపన చేయడం సరికాదని, ప్రతి సమస్యకు స్పష్టమైన పరిష్కారం, బాధ్యత, గడువు నిర్ణయించాలని అధికారులకు సూచించారు. భూసేకరణ, అనుమతులు, నిర్మాణ పనులు, నిధులు, కాంట్రాక్టు ఏజెన్సీలకు సంబంధించిన సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం, అధికారులు, ఇంజినీర్లు, ఏజెన్సీలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రాజెక్టుపై పూర్తి అవగాహన ఉన్న అధికారులతో స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకు సమగ్ర సమీక్ష నిర్వహించి, స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. సమస్య ఎక్కడ ఉందో ముందుగా గుర్తించాలి.. కారణాన్ని విశ్లేషించాలి.. పరిష్కారాన్ని ఖరారు చేసి అమలు చేయాలి. ఫలితం వచ్చే వరకు నిరంతరం పర్యవేక్షించాలి. దేవాదుల పూర్తి విషయంలో ఎలాంటి కాలయాపనకు తావులేదుఅని మంత్రి స్పష్టం చేశారు.

# వనమహోత్సవ లక్ష్యాన్ని చేరుకోవాలి



**హైదరాబాద్,ఆగష్టు25(పిసిడబ్ల్యూ న్యూస్):**రాష్ట్ర వ్యాప్తంగా వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని మంత్రి సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు. మొక్కలు నాటిన విధంగానే.. నాటిన మొక్కల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు. ప్రతి మొక్కను సంరక్షిస్తూ వందశాతం మనుగడ సాధించాలని చెప్పారు. నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా నీటిని అందించాలని సూచించారు. వన మహోత్సవం లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో గ్రామీణ అభివృద్ధి శాఖపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో కమిషనర్ దివ్య, స్పెషల్ కమిషనర్ శ్రీలక్ష్మి, జిల్లా సీఈవోలు, డీఆర్డీవోలు, డీపీవో, అడిషనల్ డీఆర్డీవోలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి సీతక్క దిశానిర్దేశంచేశారు. ఉపాధి హామీ పనులు, పంట కుంటల నిర్మాణం, మహిళా సంఘ భవనాల నిర్మాణం, నూతన చేయూత పెన్షన్ల మంజూరుపై సమీక్షించారు. ఇప్పటివరకు 86శాతం మొక్కలు నాటామని తెలిపారు. 6.18 కోట్ల మొక్కలు నాటి లక్ష్యాన్ని నిర్దేశిరచుకుని 5.32 కోట్ల మొక్కలను నాటినట్లు వెల్లడించారు. ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, విద్యార్థులు, యువతను భాగస్వాములను చేయాలని దిశానిర్దేశర చేశారు. మొక్కలకు రక్షణ కంచెలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలిపారు. అవెన్యూ ప్లాంటేషన్లలో ఫెన్సింగ్ పటిష్ఠంగా ఉండేలా చూడాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు కనీసం 60 మంది కూలీలకు ఉపాధి కల్పించాలని తెలిపారు. పనికి సిద్ధంగా ఉన్న ప్రతి కూలీకి పని అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క ఆదేశించారు. కూలీలకు వారి నివాస ప్రాంతానికి సమీపంలోనే ఉపాధి కల్పించాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో తగినంత పనుల షెల్ఫ్ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఔఓఓ-ఃూ హాజరును ప్రతిరోజూ పర్యవేక్షించాలని మార్గనిర్దేశర చేశారు. కూలీల సమీకరణ బాధ్యతను క్షేత్రస్థాయి సిబ్బందికి స్పష్టంగా అప్పగించాలని నిర్దేశిరచారు. మంజూరైన అన్ని ఫార్మ్ పాండ్ల పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ఉపాధితో పాటు నీటి సంరక్షణకు శాశ్వత ఆస్తులుగా అభివృద్ధి చేయాలని మంత్రి సీతక్క సూచించారు. తక్కువ పనితీరు ఉన్న జిల్లాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశిరచి నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఉపాధి పనులతో పాటు నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ఆదివాసి గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో చెక్ డ్యాముల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని నిర్దేశిరచారు. ఫార్మ్ పాండ్లు, ఇతర నీటి సంరక్షణ పనులను వేగంగా ప్రారంభించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి, నీటి సంరక్షణ, జీవనోపాధి ఆస్తుల సృష్టి ఏకకాలంలో జరగాలని చెప్పారు. ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు.

# పంటకుంటలు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు కనీసం 60 మంది కూలీలకు ఉపాధి కల్పించాలి**

**వన మహోత్సవ లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలి: మంత్రి సీతక్క**



**ములుగు జిల్లా ఆగస్టు25(పిసిడబ్ల్యూ న్యూస్):** పంట కుంటలు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు కనీసం 60 మంది కూలీలకు ఉపాధి కల్పించాలని, వన మహోత్సవ లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య, ప్రత్యేక కమిషనర్ శ్రీలక్ష్మితో కలిసి మంత్రి దనసరి అనసూయ సీతక్క , ఉపాధి హామీ పనులు, పంటకుంటల నిర్మాణం, మహిళా సంఘాల భవనాల నిర్మాణం, నూతన చేయూత పింఛన్ల మంజూరు, వన మహోత్సవం తదితర అంశాలపై అన్ని జిల్లాల జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారులు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు, జిల్లా పంచాయతీ అధికారులు, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ములుగు జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో చెప్పుకోదగ్గ స్థాయిలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 6.18 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటివరకు 5.32 కోట్ల మొక్కలు నాటి 86 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు తెలిపారు. మిగిలిన లక్ష్యాన్ని నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతోపాటు ప్రతి మొక్కకు క్రమం తప్పకుండా నీరు అందించాలని సూచించారు. మొక్కలకు రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా రహదారుల వెంట చేపట్టిన మొక్కల పెంపకంలో రక్షణ ఏర్పాట్లు పటిష్టంగా ఉండేలా చూడాలని తెలిపారు. వన మహోత్సవంలో ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, విద్యార్థులు, యువతను భాగస్వాములను చేయాలని మంత్రి సూచించారు. మొక్కలు నాటడంతోనే బాధ్యత పూర్తయినట్లు భావించకుండా వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించి, నూరు శాతం మనుగడ సాధించాలని స్పష్టం చేశారు. ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు కనీసం 60 మంది కూలీలకు ఉపాధి కల్పించాలని ఆదేశించారు. పనికి సిద్ధంగా ఉన్న ప్రతి కూలీకి వారి నివాస ప్రాంతానికి సమీపంలోనే పని అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కూలీలకు నిరంతరం ఉపాధి కల్పించేందుకు ప్రతి గ్రామ పంచాయతీలో తగినన్ని పనుల జాబితాను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. కూలీల సమీకరణ బాధ్యతను క్షేత్రస్థాయి సిబ్బందికి స్పష్టంగా అప్పగించడంతోపాటు ఎన్ఎంఎంఎస్ విధానంలో కూలీల హాజరు నమోదును ప్రతిరోజూ పర్యవేక్షించాలని తెలిపారు. మంజూరైన పంటకుంటల పనులను వెంటనే ప్రారంభించి, ఉపాధి కల్పనతోపాటు నీటి సంరక్షణకు ఉపయోగపడే శాశ్వత ఆస్తులుగా అభివృద్ధి చేయాలని మంత్రి ఆదేశించారు. తక్కువ పనితీరు కనబరుస్తున్న జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించి, స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశిస్తూ పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఆదివాసీ, గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో చెక్‌డ్యామ్‌లు, పంటకుంటలు, ఇతర నీటి సంరక్షణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పన, నీటి సంరక్షణ, జీవనోపాధికి ఉపయోగపడే ఆస్తుల సృష్టి ఏకకాలంలో జరిగేలా ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేయాలని మంత్రి సీతక్క సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్‌డీఓ రవీందర్, డీపీఓ వెంకయ్య, డిప్యూటీ సీఈఓ, ఏపీడీ, డీపీఎం, ప్లాంటేషన్ మేనేజర్, డీఆర్‌పీ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనం పెంచడమే లక్ష్యం

**ప్రజాభవన్‌లో వన మహోత్సవాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క**



**ములుగు జిల్లా ఆగస్టు25(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించడం మరియు పర్యావరణాన్ని పరిరక్షించడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో పౌరసరఫరాలు, అటవీ మరియు పర్యావరణ శాఖల సమన్వయంతో ఈ మొక్కలు నాటే కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రి సీతక్క (ధనసరి అనసూయ) ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజాభవన్ ప్రాంగణంలో ఆమె స్వయంగా మొక్కలు నాటారు. ప్రతి ఇంట్లో మొక్కలు నాటాలి: మంత్రి పిలుపువన మహోత్సవాన్ని ప్రారంభించిన అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ వన మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. "ప్రతి గ్రామంలోనూ, ప్రతి ఇంటి ప్రాంగణంలోనూ తప్పనిసరిగా మొక్కలు నాటాలి. కేవలం మొక్కలు నాటడంతోనే మన బాధ్యత ముగిసిపోదు, వాటిని వృక్షాలుగా మార్చే వరకు క్రమం తప్పకుండా నీరు పోస్తూ, సంరక్షించాల్సిన బాధ్యత కూడా ప్రతి పౌరుడిపై ఉంది" అని ఆమె స్పష్టం చేశారు. అడవుల పెరుగుదలతోనే వన్యప్రాణుల రక్షణప్రస్తుత సమాజంలో ఎదురవుతున్న ప్రకృతి సమస్యాత్మక పరిణామాలపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. అడవులను దట్టంగా పెంచడం ద్వారా మాత్రమే అడవి జంతువులకు అవసరమైన ఆహారం, సరైన ఆవాసం లభిస్తాయని ఆమె పేర్కొన్నారు. అడవుల్లో వనరులు పుష్కలంగా ఉంటే, వన్యప్రాణులు ఆహారం కోసం జనావాసాల్లోకి రాకుండా నివారించవచ్చని మంత్రి సూచించారు. కోతుల సమస్యకు శాశ్వత పరిష్కారం: పండ్ల మొక్కల పెంపకంగ్రామాల్లో తీవ్రంగా మారుతున్న కోతుల సమస్యపై మంత్రి సీతక్క ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రజలకు అధికంగా ఆక్సిజన్ అందించే మేలుజాతి మొక్కలతో పాటు, అడవుల్లో కోతులకు ఆహారంగా ఉపయోగపడే పండ్ల మొక్కలను విరివిగా పెంచాలని అధికారులకు, ప్రజలకు కోరారు. అడవుల్లోనే పండ్లు లభిస్తే కోతులు గ్రామాల్లోకి, పంట పొలాల్లోకి రాకుండా అడవుల్లోనే ఉంటాయని, తద్వారా రైతులకు, ప్రజలకు కోతుల బెడద తప్పుతుందని ఆమె వివరించారు. పర్యావరణ ప్రేమికురాలిగా, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం శ్రమిస్తూ, ఇలాంటి వినూత్న ఆలోచనలతో ముందుకు సాగుతున్న మంత్రి సీతక్కపై రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. ప్రకృతిని కాపాడుకోవడానికి ఆమె ఇచ్చిన పిలుపును స్ఫూర్తిగా తీసుకుని, ప్రజలందరూ పెద్ద ఎత్తున ఈ వన మహోత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నారు.

# కాకతీయ ప్రభుత్వ కళాశాలలో రెండు రోజుల IBM SkillsBuild శిక్షణా కార్యక్రమం ముగింపు..




**హనుమకొండ, ఆగస్టు 25, (పీసిడబ్ల్యూ న్యూస్):** కాకతీయ ప్రభుత్వ కళాశాల (స్వయంప్రతిపత్తి), హనుమకొండలోని ఝాఖజ & ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల IBM SkillsBuild శిక్షణా కార్యక్రమంలి నేడు అధ్యాపకులు మరియు విద్యార్థుల సమక్షంలో నిర్వహించిన ముగింపు కార్యక్రమంతో విజయవంతంగా ముగిసింది. ముగింపు కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి రజని లత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులకు పరిశ్రమకు అనుగుణమైన శిక్షణ అందించడంలో TSKC & ప్లేస్‌మెంట్ సెల్ చేస్తున్న కృషిని అభినందించారు. తరగతి గది పరిధిని దాటి తమ నైపుణ్యాలను నిరంతరం అభివృద్ధి చేసుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమం ద్వారా పొందిన జ్ఞానాన్ని తమ విద్యా మరియు వృత్తి అభివృద్ధికి సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా డా. ఎ. అనిల్ కుమార్, ఝాఖజ సమన్వయకర్త & ప్లేస్‌మెంట్ అధికారి, మాట్లాడుతూ, విద్యార్థులకు భవిష్యత్‌కు సిద్ధమైన డిజిటల్ నైపుణ్యాలు మరియు పరిశ్రమకు సంబంధించిన జ్ఞానాన్ని అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యార్థుల చురుకైన భాగస్వామ్యాన్ని అభినందిస్తూ, తమ ఉపాధి అవకాశాలు మరియు వృత్తి ప్రగతిని మెరుగుపరుచుకోవడానికి IBM SkillsBuild వంటి వేదికల ద్వారా నిరంతరం అభ్యసించాలని సూచించారు.

శిక్షణా తరగతులను IBM శిక్షకులు శ్రీమతి వర్షిత మరియు శ్రీమతి ఉదయశ్రీలి నిర్వహించారు. వారు విద్యార్థులకు పరస్పర చర్చలతో కూడిన తరగతులు మరియు ప్రాయోగిక అభ్యాస కార్యక్రమాల ద్వారా మార్గనిర్దేశం చేశారు.

విద్యార్థులు శిక్షణా తరగతుల్లో చురుకుగా పాల్గొని, నిర్దేశిత అభ్యాస మాడ్యూళ్లను పూర్తి చేశారు. డా. శ్రీకాంత్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్స్, శిక్షకులు, అధ్యాపకులు, నిర్వాహకులు మరియు విద్యార్థులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ముగింపు కార్యక్రమానికి ప్రొఫెసర్ రాజశేఖర్. ప్రొఫెసర్ శ్రీనాథ్, డా. దినకర్. డా. జి. కె. కుమార్, సాగర్, నవీన్, బాలూ, వందన. ఇతర అధ్యాపకులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులు డిజిటల్ నైపుణ్యాలు, భవిష్యత్‌కు సిద్ధమైన సాంకేతికతలు మరియు వృత్తి ఆధారిత అభ్యాసంపై విలువైన అవగాహన పొందడంతో, వారి సమగ్ర నైపుణ్యాభివృద్ధి మరియు వృత్తి సిద్ధతకు దోహదపడే విధంగా కార్యక్రమం సానుకూల వాతావరణంలో ముగిసింది.

# సైనికుడి భూమి కబ్జాపై చర్యలు తీసుకోవాలి




**మల్లంపల్లి మండల ప్రతినిధి ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** నల్లబెల్లి మండలం బొల్లోనిపల్లి గ్రామానికి చెందిన సీఆర్‌పీఎఫ్ జవాన్ తిప్పని సుధాకర్, ఆయన సోదరుడు తిప్పని శ్రీనివాస్‌కు చెందిన భూమిని అక్రమంగా కాజేశారని ఆరోపిస్తూ అణగారిన వర్గాల వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు పరికి కోర్నేల్ మాదిగ, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు, సామాజికవేత్త ఆకుల సాంబారావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు. వారు మాట్లాడుతూ.. రామచంద్రాపురం శివారులోని సోమ్లా తండా ప్రాంతంలో పాత సర్వే నంబర్ 3193, ఖాతా నంబర్ 282లో ఉన్న మొత్తం ఎనిమిది ఎకరాల కుష్కి భూమిలో సీఆర్‌పీఎఫ్ జవాన్ తిప్పని సుధాకర్‌కు నాలుగు ఎకరాలు, ఆయన సోదరుడు తిప్పని శ్రీనివాస్‌కు నాలుగు ఎకరాలు ఉన్నాయని తెలిపారు. భూ యజమానులు తమ భూమిని విక్రయించకుండానే క్యాతం ప్రవీణ్ పేరుపై రెవెన్యూ అధికారులు ఎలా పట్టా చేశారని వారు ప్రశ్నించారు. క్యాతం ప్రవీణ్ పేరుపై నమోదైన సర్వే నంబర్ 3193/2, ఖాతా నంబర్ 1539ను వెంటనే రద్దు చేసి, సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. దేశానికి సేవలందిస్తున్న సైనికుడి కుటుంబానికి చెందిన భూమిపైనే ఇలాంటి వివాదం తలెత్తితే సామాన్య రైతుల పరిస్థితి ఏంటని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భూ వ్యవహారంలో మైనింగ్ రంగానికి చెందిన మార్త సదానందం, మార్త నిరంజన్ తదితరుల పాత్రపై కూడా సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. జవాన్ కుటుంబం భూ సమస్యపై రెవెన్యూ అధికారులు, జిల్లా కలెక్టర్ ఎందుకు స్పందించడం లేదో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా వెంటనే చర్యలు చేపట్టి, భూమిని తిరిగి అప్పగించాలని కోరారు. ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు సీఆర్‌పీఎఫ్ జవాన్ కుటుంబానికి అండగా నిలిచి, న్యాయం జరిగే వరకు పోరాటానికి సహకరించాలని పిలుపునిచ్చారు.

# పచ్చని ములుగు కోసం ప్రతి ఇంటికీ ఒక చెట్టు

**చైర్‌పర్సన్ చంద్రకళ బిక్షపతి**

**మున్సిపల్ కమిషనర్ జనగాం సంపత్ గారి ఆధ్వర్యంలో**



**ములుగు మున్సిపాలిటీ ఆగస్టు25 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కమిషనర్ జనగాం సంపత్ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ములుగు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి ములుగు పీఆర్ ఇంజినీరింగ్ కార్యాలయం వరకు రహదారి వెంట మొక్కలు నాటారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి హాజరై మొక్కలు నాటారు. ఆమెతో పాటు మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ చంద్రకళ బిక్షపతి మాట్లాడుతూ ప్రజల సంక్షేమంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ములుగు పట్టణాన్ని పచ్చదనంతో నింపేందుకు ప్రతి కుటుంబం బాధ్యతగా తీసుకుని తమ ఇంటి ఆవరణలో కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటికి ఒక చెట్టు.. ప్రతి కుటుంబానికి స్వచ్ఛమైన గాలి.. పచ్చని ములుగు మనందరి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. మొక్కలు నాటడంతో కార్యక్రమం పూర్తికాదని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించి పెద్ద చెట్టుగా పెంచినప్పుడే వన మహోత్సవానికి నిజమైన సార్థకత చేకూరుతుందని తెలిపారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రజలు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. పచ్చని ములుగు పరిశుభ్రమైన ములుగు ఆరోగ్యకరమైన ములుగు లక్ష్యంగా ప్రతి ఒక్కరూ మొక్కల సంరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**● పచ్చదనం పెంపొందించి పర్యావరణ సమతుల్యతను కాపాడాలి ● మొక్కల పెంపకంతో పచ్చని భవిష్యత్తుకు బాటలు: జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**



**ములుగు జిల్లా ఆగస్టు25(పిసిడబ్ల్యూ న్యూస్):** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, పచ్చదనాన్ని పెంపొందించి పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు పాటుపడాలని, మొక్కల పెంపకంతో పచ్చని భవిష్యత్తుకు బాటలు వేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు. వన మహోత్సవం సందర్భంగా మంగళవారం గట్టమ్మ సమీపంలోని పంచాయతీరాజ్ పైలాన్ ఆవరణలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా అటవీ అధికారి వికాస్ మీనాతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో మొక్కలు, అడవులు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించడంతోపాటు వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు పచ్చదనాన్ని విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. వన మహోత్సవాన్ని కేవలం మొక్కలు నాటే కార్యక్రమంగా కాకుండా, ప్రకృతిని పరిరక్షించే సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావించాలని సూచించారు. భావితరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, అవి వృక్షాలుగా ఎదిగే వరకు సంరక్షించాలని పిలుపునిచ్చారు. నాటిన ప్రతి మొక్కను కాపాడినప్పుడే వన మహోత్సవ లక్ష్యం నెరవేరుతుందని, పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు బాటలు వేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎఫ్‌డీఓ సత్తయ్య,జాకారం సర్పంచ్, అటవీ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వనమహోత్సవంతో పచ్చదనం పెంపొందించాలి

**● మొక్కలు నాటడమే కాదు.. సంరక్షణ కూడా ముఖ్యం: సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్**



**పెనుబల్లి, ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్)**:వనమహోత్సవం సందర్భంగా పెనుబల్లి మండలం కొత్తలంకపల్లి ఫారెస్ట్ రేంజ్ పరిధిలో అటవీ శాఖ ఆధ్వర్యంలో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతో పాటు పచ్చదనాన్ని పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే పెద్దఎత్తున మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. మొక్కలు నాటడంతో బాధ్యత పూర్తికాదని, అవి ఎదిగే వరకు నిరంతరం సంరక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వనమహోత్సవంలో భాగంగా అటవీ ప్రాంతాల్లో పెద్దఎత్తున మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజలు కూడా వనమహోత్సవంలో భాగస్వాములై ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# చిత్తడి నేలల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

**● జలవనరుల హద్దులను క్షేత్రస్థాయిలో పక్కాగా గుర్తించాలి ● జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.**



**ములుగు జిల్లా ఆగష్టు25(పిసిడబ్ల్యూ న్యూస్)**: జిల్లాలోని చిత్తడి నేలల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని, జలవనరుల హద్దులను క్షేత్రస్థాయిలో పక్కాగా గుర్తించాలని జిల్లా కలెక్టర్, జిల్లా చిత్తడి నేలల కమిటీ చైర్మన్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం నూతన సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి చిత్తడి నేలల కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలోని చిత్తడి నేలల గుర్తింపు, సర్వే, హద్దుల నిర్ధారణ, తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిత్తడి నేలలు, జలవనరుల పరిరక్షణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లాలోని జలవనరులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాటి విస్తీర్ణం, హద్దులకు సంబంధించిన వివరాలను పక్కాగా నమోదు చేయాలని సూచించారు. సర్వే, హద్దుల నిర్ధారణ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, సమగ్ర నివేదికను రాష్ట్ర చిత్తడి నేలల ప్రాధికార సంస్థకు పంపించాలని ఆదేశించారు.జలవనరుల పరిశీలనలో నీటిపారుదల, అటవీ, రెవెన్యూ శాఖలు ప్రధాన బాధ్యత వహించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, పురపాలక, కాలుష్య నియంత్రణ మండలి, మత్స్య, వ్యవసాయ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయం లోపించకుండా క్షేత్రస్థాయి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.ప్రతి జలవనరును స్వయంగా పరిశీలించి, వాస్తవ పరిస్థితుల ఆధారంగా వివరాలను నమోదు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పనుల పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షిస్తూ, ఎక్కడైనా సమస్యలు ఎదురైతే సంబంధిత శాఖల సమన్వయంతో వెంటనే పరిష్కరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఎఫ్ ఓ వికాస్ మీనా, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ కృష్ణవేణి, మున్సిపల్ కమిషనర్ సంపత్, డి పి ఓ వెంకయ్య, డి ఏ ఓ సురేష్ కుమార్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు, డి ఆర్ డి ఓ రవీందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

**● ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలి ● పచ్చదనం పెంపొందించడమే లక్ష్యం ● మొక్కల సంరక్షణపై దిశానిర్దేశం ● భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందించాలి: ఎంపీడీవో చంద్రశేఖర్**





**కల్లూరు, ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్)**: వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలో బత్తులపల్లి గ్రామంలో ఎంపీడీవో చంద్రశేఖర్, గ్రామ సర్పంచ్ ఉమారాణి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గ్రామంలో పచ్చదనం పెంపొందించేందుకు విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే మొక్కల పెంపకం ఎంతో అవసరమని పేర్కొన్నారు. మొక్కలు నాటడంతోనే బాధ్యత పూర్తికాదని, వాటిని సంరక్షించి ఏపుగా పెరిగేలా నిరంతరం చర్యలు తీసుకోవాలని సూచించారు.వనమహోత్సవంలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని ఎంపీడీవో చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. భూగర్భ జలాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరు ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. గ్రామంలో అధికారులు ప్రతి ఇంటిని పరిశీలించి వారికి అవగాహన కల్పిస్తూ ఇంకుడు గుంతలు నిర్మాణాన్ని చేపట్టి అవి త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఉమారాణి మాట్లాడుతూ గ్రామాల్లో పచ్చదనం పెంపొందించేందుకు ప్రజలు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని కోరారు. ఉపాధి హామీ ద్వారా చేపట్టబోయే ఇంకుడు గుంతల పనులను గ్రామ సర్పంచ్ ఉమారాణి, ఎంపీడీవో చంద్రశేఖర్ గ్రామ పెద్దలతో కలిసి ఇంకుడు గుంతలకు ముగ్గు పోసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు జంగా పిచ్చిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఏపీవో హేమమాలిని, టీఏ మురళి, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యే గొప్ప ఆస్తి... పుస్తకాల పంపిణీతో సేవా సందేశం

**భవిత సెంటర్ విద్యార్థులకు ఉచిత విద్యా కిట్లు అందించిన శ్రీ నాగ సాయి చంద్ర హెల్పింగ్ హాండ్స్**





**హనుమకొండ ప్రతినిధి,ఆగష్టు25(పిసిడబ్ల్యూ న్యూస్)**: విద్యార్థుల విద్యాభ్యాసానికి తోడ్పాటు అందించడం సమాజ అభివృద్ధికి పెట్టుబడిగా భావిస్తూ శ్రీ నాగ సాయి చంద్ర హెల్పింగ్ హాండ్స్ మరో సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. సంస్థ అధ్యక్షులు నూగూరి చంద్రమోహన్, కోర్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వరంగల్ ఎల్‌బీ నగర్ ప్రభుత్వ మాసూమ్ అలీ ఉన్నత పాఠశాలలోని భవిత సెంటర్‌లో చదువుతున్న అవసరార్థ విద్యార్థులకు రూ.30 వేల విలువైన వాటర్ ప్యూరిఫైయర్, వాటర్ ఫిల్టర్, స్టీల్ బాటిల్స్, నోట్ పుస్తకాలు, హాట్ బాక్స్‌లు, పెన్సిళ్లు తదితర విద్యా సామగ్రిని మంగళవారం ఉచితంగా పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వరంగల్ మండల విద్యాధికారి ఎస్. వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ.. సేవా దృక్పథంతో విద్యార్థులకు అవసరమైన సామగ్రిని అందించడం గొప్ప సామాజిక బాధ్యతగా అభివర్ణించారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు చదువుపై మరింత ఆసక్తిని కలిగిస్తాయని తెలిపారు. అవసరార్థులకు చేయూతనందిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న శ్రీ నాగ సాయి చంద్ర హెల్పింగ్ హాండ్స్ భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని సూచించారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ హనుమకొండ జిల్లా కోశాధికారి డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, భవిత సెంటర్ ఇన్‌చార్జ్ కె. సువర్ణ, ఉపాధ్యాయురాలు పి. స్వాతి, కోర్ కమిటీ సభ్యులు డి. శశికిరణ్, ఎం. శ్రీనివాస్, కె. శ్రీధర్, కాశీనాథ్, రఘువంశ్, సుభాష్, రామకృష్ణ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక సదస్సుకు దారుస్సలాం తరలివెళ్లిన ఎంఐఎం శ్రేణులు..

**జెండా ఊపి వాహన ర్యాలీని ప్రారంభించిన ఎంఐఎం అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్..**





**కరీంనగర్, ఆగస్టు 25(పిసిడబ్ల్యూ న్యూస్)**: ఎంఐఎం పార్టీ ప్రధాన కార్యాలయం హైదరాబాద్ దారుసలాంలో నిర్వహించ తలపెట్టిన జల్సా రహమతుల్-లీల్-ఆలమీన్ ఆధ్యాత్మిక బహిరంగ సభకు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు ఆదివారం కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుంచి వందలాదిగా ఎంఐఎం శ్రేణులు, పార్టీ కరీంనగర్ సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో మంగళవారం తరలివెళ్లారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ .. కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుంచి 100 వాహనాలలో 500 మంది, కరీంనగర్ పట్టణం నుంచి 35 డివిజన్లలో ప్రతి డివిజన్ నుంచి 4కార్ల చొప్పున 125 వాహనాలలో దాదాపు 500 మంది ఎంఐఎం పార్టీ నాయకులు, డివిజన్ల అధ్యక్షులు, కార్యదర్శులు, క్రియాశీలక కార్యకర్తలు హైదరాబాద్ తరలివెళ్లినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ ఏడాది కూడా భారీ ఎత్తున క్రియాశీలక కార్యకర్తలను కూడగట్టి ఎక్కువ సంఖ్యలో వెళ్లినట్లు చెప్పారు. ర్యాలీకి ముందు హాఫిజ్ అస్గర్ అలీ దువా ప్రార్థన చేశారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్లు సయ్యద్ ఇబ్రహీం, మాజిద్ హుస్సేన్, మాజీ కార్పొరేటర్ ఆరిఫ్ అహ్మద్, మాజీ కోఆప్షన్ సభ్యులు అహ్మద్ మొహియుద్దీన్ బాబుజానీ, నాయకులు ఫసియుద్దీన్ ఖాలీద్, ఎంఏ సలీమ్, అబ్దుల్ గఫ్ఫార్, ఖాజా మజారోద్దీన్, వాజిద్ అలీఖాన్, మేరాజ్, అబ్దుల్లా ఖాన్, ఆమెర్, హాఫిజ్ అబ్దుల్ జబ్బార్, యునూస్, యాసర్, అల్మాస్, ఇమ్రాన్, జాకీర్, బాబా ఖాలీద్ తదితరులున్నారు.

# ఉద్యమం చేసిన వారికి న్యాయం ఎప్పుడు?

**● తెలంగాణ ఉద్యమకారుల సమస్యలపై 27న జరిగే రాష్ట్రస్థాయి మహాసభకు సీపీయూఎస్ఐ - డీబీఎస్‌వీ పిలుపు**



**హనుమకొండ ప్రతినిధి,ఆగష్టు25(పిసిడబ్ల్యూ న్యూస్)**: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వేలాది మంది ఉద్యమకారులు నేటికీ ఉద్యోగాలు, ఉపాధి, సంక్షేమ పరంగా ఆశించిన గుర్తింపు పొందలేదని ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ (సి పి యు ఎస్ ఐ), దళిత బహుజన శ్రామిక విముక్తి (డిబిఎస్వి) ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో ఉద్యమకారుల హక్కులు, సంక్షేమం, భవిష్యత్ కార్యాచరణపై చర్చించేందుకు ఆగస్టు 27న వరంగల్‌లో రాష్ట్రస్థాయి మహాసభ నిర్వహించనున్నట్లు జిల్లా కార్యదర్శి గడ్డం శరత్ తెలిపారు. తెలంగాణ ఉద్యమం కేవలం రాజకీయ ప్రక్రియ మాత్రమే కాకుండా సామాజిక న్యాయం కోసం సాగిన ప్రజా ఉద్యమమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర సాధన కోసం పోరాడిన విద్యార్థులు, నిరుద్యోగులు, రైతులు, కార్మికులు, మహిళలు, ప్రజాసంఘాల కార్యకర్తలు తమ జీవితాలను అంకితం చేశారని గుర్తు చేశారు.రాష్ట్రం ఏర్పడి దశాబ్దం దాటుతున్నా అనేక మంది ఉద్యమకారులు ఉద్యోగ అవకాశాలు, ఉపాధి, సంక్షేమ పథకాల విషయంలో వెనుకబడిన పరిస్థితి కొనసాగుతోందన్నారు. ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా సమగ్ర విధానాన్ని రూపొందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రాధాన్యం, ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు, కుటుంబాలకు భరోసా కల్పించే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం చేపట్టే రాష్ట్రస్థాయి మహాసభకు అన్ని ఉద్యమకారులు, ప్రజాసంఘాలు, విద్యార్థి, యువజన, మహిళా, కార్మిక, రైతు సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గడ్డం శరత్ విజ్ఞప్తి చేశారు.

# ఏటూర్ నాగారంలోని మీసేవ,ఆధార్ సెంటర్ల తనిఖీలు

**అక్రమ దందాలకు పాల్పడితే సహించబోము : తహశీల్దార్ జగదీశ్వర్**

**ఆధార్ సెంటర్లో అధిక రుసుము వసూలు చేస్తే చర్యలు తప్పవు : ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్**

**అధిక రుసుము వసూలు చేస్తే , సంబంధిత కేంద్రంపై సస్పెన్షన్‌తో పాటు జరిమానా (ఫైన్) కూడా విధించబడుతుంది.**

**రేట్ చార్ట్ ప్రకారమే రుసుము తీసుకోవాలి, దరఖాస్తు దారుణతో దురుసుగా ప్రవర్తించకూడదు**





**ములుగు జిల్లా, ఆగష్టు25(పిసిడబ్ల్యూ న్యూస్)**: ఏటునాగారం మండలంలోని ఆధార్ మరియు మీసేవ సెంటర్లను ఏటూరు నాగారం తహసిల్దార్ జగదీశ్వర్, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ మరియు రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్ లతో కలిసి తనిఖీ చేశారు. ఇటీవల పలు పత్రికలలో మరియు న్యూస్ చానెల్స్ లో ప్రచురితమైన మీ సేవలో అధిక వసూళ్లు వార్త పైన ఏటూరు నాగారం మండల కేంద్రంలోని ఆధార్ సెంటర్ మరియు మీసేవ సెంటర్లలో తనిఖీలు చేసి దరఖాస్తు దారుల నుండి అధిక రుసుము వసూలు చేయద్దు అని తీవ్రంగా ఆధార్ నిర్వాహకులను మరియు మీసేవ నిర్వాహకులను తీవ్రంగా హెచ్చరించారు.మీసేవ కేంద్రాలను ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి జూణ గైడ్లెన్స్ ప్రకారం మీ సేవ కేంద్రాన్ని నడపవలనని సూచించారు. మీసేవ మరియు ఆధార్ సెంటర్లో తప్పకుండా సిటిజెన్ చాప్టర్, భూభారతి కి సంబంధించిన ఫ్లెక్సీలు, మీసేవ లోగో, మరియు తహసిల్దార్, ఈడీఎం, పరిష్కారం కాల్ సెంటర్ల యొక్క ఫోన్ నెంబర్లు తప్పనిసరిగా ఉండవలెనని ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆదేశించారు. కళ్యాణ లక్ష్మి, UDID(సదరం), బర్త్ మరియు డెత్ సర్టిఫికెట్లు ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని మరియు మీసేవ ఆపరేటర్లు ప్రజల పట్ల సున్నితంగా ఉంటూ వారికి మీసేవ సర్వీసులను మరియు ఇతర అన్ని రకాల ఆన్లైన్ సేవలను అందించాలని ఆదేశించారు. నిర్ణీత రుసుము కంటే ఎక్కువ రుసుము దరఖాస్తుదారుడు నుంచి తీ న ం క ం న్న ట్ల ం ం ం తే తప్పనిసరిగా అట్టి మీసేవ సెంటర్ పై కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ జగదీశ్వర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మీసేవ జిల్లా మేనేజర్ పోలోజు విజయ్ మరియు మీసేవ మరియు ఆధార్ సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# గంగాధర కేజీబీవీలో అన్న అక్క మెంటార్షిప్ – ఏఐ, డిజిటల్ లెర్నింగ్ శిక్షణ తరగతులు ఘనంగా ముగింపు





**గంగాధర ఆగస్టు 25(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన 'అన్న అక్క మెంటార్షిప్ - కార్యక్రమంలో భాగంగా ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ అటనామస్ కళాశాలకు చెందిన బీకాం, బీబీఏ ఐదవ సెమిస్టర్ విద్యార్థులు మరియు బీకాం ఆర్వో మూడవ సెమిస్టర్ విద్యార్థులు కరీంనగర్ జిల్లా గంగాధర మండలం న్యాలకొండపల్లిలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు చేపట్టిన ఏఐ మరియు డిజిటల్ లెర్నింగ్ పై శిక్షణ తరగతులు విజయవంతంగా ముగిసాయి. ఈ సందర్భంగా ఎస్సారార్ ప్రభుత్వ అటనామస్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ మరియు అన్న అక్క మెంటార్షిప్ జిల్లా నోడల్ అధికారి మధు రాజేష్ మాట్లాడుతూ డిగ్రీ కళాశాల విద్యార్థులు పాఠశాల విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్ అండ్ అప్లికేషన్స్, కోడింగ్, పైతాన్ లాంగ్వేజ్, డిజిటల్ లర్నింగ్, కంప్యూటేషనల్ థింకింగ్ ఆర్డీనో బోర్డు ప్రయోగం వంటి పలు అంశాలపై 15 రోజులలో 30 గంటల పాటు బోధన చేసి విద్యార్థుల చేత సాధన చేయించారు. కళాశాల కామర్స్ విభాగ నోడల్ అధికారి డాక్టర్ ఎం మల్లారెడ్డి మాట్లాడుతూ కామర్స్ మరియు బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ ఐదవ సెమిస్టర్ కు చెందిన విద్యార్థులు తొట్ల రమ్య బృంద నాయకత్వంలో గంగాధర కేజీబీవీ పాఠశాలలో ఇంటర్న్షిప్ కార్యక్రమాన్ని పూర్తి చేశారని, వారిని అభినందించారు. ఈ సందర్భంగా కేజీబీవీ పాఠశాల ప్రత్యేక అధికారి పూర్ణిమ గౌతమి మాట్లాడుతూ డిగ్రీ విద్యార్థులు పాఠశాల విద్యార్థులకు ఏఐ, డిజిటల్ లెర్నింగ్ పై శిక్షణ తరగతులను నిర్వహించడం చాలా అభినందనీయమని, ఇది విద్యార్థులకు ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కే రామకృష్ణ, జిల్లా నోడల్ అధికారి మరియు కామర్స్ విభాగ నోడల్ అధికారి విద్యార్థి బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ పి నితిన్, టి రాజయ్య , ఉన్నత విద్య ఐకాస చైర్మన్ డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి, జిల్లా నోడల్ అధికారి మధు రాజేష్, కామర్స్ విభాగ నోడల్ అధికారి డాక్టర్ ఎం మల్లారెడ్డి, కేజీబీవీ ప్రత్యేక అధికారి పూర్ణిమ గౌతమి సమన్వయకర్త బి గౌతమి, కళాశాల స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఎం శ్రీనివాస్ రెడ్డి, ఐక్యూ ఏసి సమన్వయకర్త డాక్టర్ హర్ జ్యోతికౌర్, పాఠశాల ఉపాధ్యాయులు కళ్యాణి, జ్యోతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల గంగాధరలో ఘనంగా ఫ్రెషర్ డే వేడుకలు....






**గంగాధర ఆగస్టు 25(పిసిడబ్ల్యూ న్యూస్):**కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ లో ఈరోజు ప్రభుత్వ జూనియర్ కళాశాల గంగాధరలో ఫ్రెషర్ డే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు ప్రథమ సంవత్సర విద్యార్థి,విద్యార్థుల ను ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కరీంనగర్ డిఐఇఓ సత్యవర్ధన్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికతో చదివి ఉన్నత స్థాయిలో ఉండాలని సూచిస్తూ, సామాజిక కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ సత్యనారాంజనేయ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు కలలు కనండి కలలు నెరవేర్చే క్రమంలో కష్టపడి మంచి ఫలితాలు సాధించాలని తెలుపుతూ విద్యార్థిని,విద్యార్థులు గత ఫలితాల కంటే అత్యధిక ఫలితాలు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకులను తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం జె. ఇందూర, రాజ మహేందర్, రాజు, మహేశ్వర్, సురేష్ , మనోహర్, శేఖర్,రాజు,వనిత, లైబ్రేరియన్ , కళాశాల ఆఫీసు సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సురవరం ప్రతాప్ రెడ్డి జీవిత చరిత్ర ఆధారిత చిత్రం స్ఫూర్తిదాయకం: వి. శ్రీనివాస్ గౌడ్



**హైదరాబాద్, ఆగస్టు 25(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ వైతాళికుడు, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, సంపాదకుడు సురవరం ప్రతాప్ రెడ్డి జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన "సురవరం" బయోపిక్ ప్రతి తెలంగాణ వాసికి స్ఫూర్తినిచ్చే చిత్రమని మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు.సురవరం ప్రతాప్ రెడ్డి సాహితీ వైజయంతి ట్రస్ట్ నిర్మించిన ఈ చిత్రం 2 గంటల 40 నిమిషాల ప్రివ్యూను మంగళవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ దర్శకుడు శేఖర్ కమ్ముల, తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షుడు, ట్రస్ట్ అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ఉపాధ్యక్షుడు కొండా లక్ష్మీకాంత్ రెడ్డి, సన్‌షైన్ హాస్పిటల్స్ డైరెక్టర్ డా. గురువారెడ్డి తదితరులు హాజరయ్యారు. చిత్రాన్ని వీక్షించిన అనంతరం వి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, సురవరం ప్రతాప్ రెడ్డి సేవలను గౌరవిస్తూ ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపట్టినప్పటికీ, ఆయన జీవితాన్ని వెండితెరపై ఆవిష్కరించడం అభినందనీయమన్నారు. నిజాం నిరంకుశ పాలనలో తెలంగాణ ప్రజలు అనుభవించిన దారిద్ర్యం, అణచివేత, ప్రాథమిక హక్కుల లేమిని హృదయాన్ని కదిలించేలా చిత్రంలో ప్రతిబింబించారని పేర్కొన్నారు. ప్రతి తెలంగాణవాసి ఈ చిత్రాన్ని చూసి చరిత్రను తెలుసుకోవాలని పిలుపునిచ్చారు.ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల మాట్లాడుతూ, హైదరాబాద్ రాజ్యంలో ఉర్దూ ఆధిపత్యం నెలకొన్న కాలంలో మాతృభాష తెలుగు విద్యకు అవకాశాలు లేకపోయినా, సురవరం ప్రతాప్ రెడ్డి ప్రజల్లో చైతన్యం నింపిన తీరును ఈ చిత్రం అద్భుతంగా ఆవిష్కరించిందన్నారు. నిజాం కాలం నాటి తెలంగాణ చరిత్రను నేటి తరానికి పరిచయం చేసే విలువైన చిత్రమిదని తెలిపారు.ఈ కార్యక్రమంలో చిత్ర దర్శకులు బి.ఎం. రెడ్డి, జి. హర్షవర్ధన్ రాయల్, రచయిత బి. విజయప్రసాద్, సురవరం కుటుంబ సభ్యులు డా. సురవరం కృష్ణవర్ధన్ రెడ్డి, సురవరం అనిల్ కుమార్ రెడ్డి, సురవరం కపిల్, సురవరం గిరిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేంసూర్‌లో నూతన పెట్రోల్ పంప్‌కు స్థల పరిశీలన

## - బీరపల్లి గ్రామంలో ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్



**వేంసూర్, ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్) :**
మండలంలో బీరపల్లి గ్రామంలో నూతన రిటైల్ పెట్రోల్ పంప్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించిన స్థలాన్ని సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పెట్రోల్ పంప్ ఏర్పాటుకు అవసరమైన నిబంధనలు, స్థల పరిస్థితులు, ఇతర అంశాలను అధికారులతో కలిసి పరిశీలించారు.పెట్రోల్ పంప్ ఏర్పాటుకు సంబంధించి అవసరమైన అనుమతులు, నిబంధనల అమలు, స్థల అనుకూలత తదితర అంశాలపై అధికారులు క్షుణ్ణంగా పరిశీలన చేపట్టారు. నిబంధనలకు అనుగుణంగా ఉన్న అంశాలను పరిగణనలోకి తీసుకుని నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ (ఎన్ఓసీ) జారీకి సంబంధించిన ప్రక్రియను పరిశీలిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత..






## ● మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి..

**మానకొండూర్ ఆగస్టు 25(పిసిడబ్ల్యూ న్యూస్):** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. మంగళవారం తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటడం ద్వారా మానకొండూర్ నియోజకవర్గంలో వన మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ ఆవరణలో పలు మొక్కలు నాటి వాటి సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యం కారణంగా అనేక అనర్థాలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. వాతావరణ మార్పులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వర్షపాతం అసమతుల్యత వంటి సమస్యలకు పర్యావరణ కాలుష్యం కూడా ఒక కారణమని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రస్తుతం ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు బాధ్యతగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.పర్యావరణ సమతుల్యతను సాధించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని ఎమ్మెల్యే తెలిపారు. పెద్ద సంఖ్యలో మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. కేవలం మొక్కలు నాటడంతో కార్యక్రమం పూర్తికాదని, వాటిని కాపాడి పెంచినప్పుడే వన మహోత్సవ లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. గ్రామపంచాయతీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత, మహిళలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేసి పచ్చదనాన్ని పెంపొందించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబం కనీసం కొన్ని మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని కోరారు.మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాల్లో ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని, భూగర్భ జలాల పరిరక్షణకు కూడా దోహదపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వన మహోత్సవంలో ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బండారి రమేష్ గౌడ్ , నుస్తులాపూర్ పాక్స్ చైర్మన్ మొరపల్లి రమణారెడ్డి, ఎంపీడీవో నంగునూరు రాజీవ్ మల్హోత్రా, ఎంపీ ఓ శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ పొన్నాల సంపత్, ఉప సర్పంచ్ కేతిరెడ్డి ఎల్లారెడ్డి, జి పి ఏపీఎం సంపత్, ఫారెస్ట్ జిల్లా రేంజ్ ఆఫీసర్, డీఆర్ఓ కిరణ్మయి, చైతన్య ఆనంద్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ అన్వర్ హుసేన్, మాజీ ఎంపీపీలు కుంట రాజేందర్ రెడ్డి, శ్రీగిరి రంగారావు, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, అల్లాడి రఘునాథరావు, బైరి చంద్రమౌళి, గోపు మల్లారెడ్డి, మామిడి అనిల్ కుమార్, బుధాకరు శ్రీనివాస్, కమలాకర్, కనకమల్లు, కొండల్ రెడ్డి, అంకూస్,పోతుగంటి శ్రీనివాస్, శ వర్కర్లు, అంగన్వాడీ టీచర్స్, మాత్మ నగర్ స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి క్షేత్రస్థాయి పరిశీలన

## - ఫిర్యాదులను నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలి: సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్

**కల్లూరు, ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సబ్ కలెక్టర్ ఏన్కూర్ తహసీల్దార్ కార్యాలయంలో సంబంధిత రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులు, వాటి పరిష్కారానికి చేపట్టిన చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజల నుంచి అందిన ఫిర్యాదులకు సంబంధించిన ప్రదేశాలను సబ్ కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సమస్యల పరిష్కారంలో వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఫిర్యాదులను నిబంధనల ప్రకారం పరిశీలించి, అర్హత ఉన్న సమస్యలను ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ప్రజలకు రెవెన్యూ సేవలు సకాలంలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



PCW తెలుగు దినపత్రిక



# దేశంలోని కోటి కుటుంబాలకు సౌర విద్యుత్తు..

- ప్రపంచంలోనే అతిపెద్ద రూఫ్ టాప్ సోలార్ సిస్టం.. • సూర్యఘర్ పథకాన్ని వినియోగించుకోండి • పోస్టర్ ఆవిష్కరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



**కరీంనగర్ టౌన్ ఆగస్టు 25(పిసిడబ్ల్యూ న్యూస్):** పేదలపై విద్యుత్ భారాన్ని తగ్గించడం, తద్వారా కర్బన ఉద్ఘరాలు,వాతావరణ కాలుష్యాన్ని నివారించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని తీసుకువచ్చిందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు.జైవిక్ కంపెనీ భాగస్వామ్యంలోతెలంగాణలో ఈ పథకాన్ని అమలు చేయడానికి మారుతి ఏజెన్సీస్ ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.మారుతి ఏజెన్సీస్ నిర్వాహకుడు తిప్పారపు ఆంజనేయులు, ఆ సంస్థ ప్రతినిధులు దేవోజు వెంకటరమణాచారి,తిప్పారపు రవివర్మ లతో కలసి ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం పోస్టర్లను మంగళవారం ఇక్కడ ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 2027 మార్చి నాటికి దేశంలోని కోటి కుటుంబాలకు సౌర విద్యుత్ అందించే లక్ష్యంతో కేంద్రం పనిచేస్తున్నదని తెలిపారు. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద రూఫ్ టాప్ సోలార్ స్కీమ్ గా ఆయన అభివర్ణించారు.ఈ పథకం కింద ప్రతి కుటుంబానికి సగటున రూ.77,800 సహాయం అందుతుందన్నారు. ఒక కిలో వాట్ వరకు రూ.30,000,రెండు కిలోవాట్లకు రూ. 60000, మూడు కిలోవాట్లకు 78 వేల సబ్సిడీ లబ్ధిదారులకు లభిస్తుందన్నారు. ఈ పథకం ద్వారా తమ గృహాలకు అవసరమైన విద్యుత్తును వాడుకొని మిగిలిన విద్యుత్తును లబ్ధిదారులు డిస్కంలకు విక్రయించడం ద్వారా ఆదాయం పొందవచ్చని సూచించారు. ఈ పథకానికి సంబంధించిన వివరాలను విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన మారుతి ఏజెన్సీస్ నిర్వాహకులను కోరారు.

# బీపీ మండల్ జయంతి సందర్భంగా ఘన నివాళులు



**హైదరాబాద్, ఆగస్టు 25(పిసిడబ్ల్యూ న్యూస్):** బీసీ దళ్ జాతీయ అధ్యక్షుడు, బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ చైర్మన్ దుంధ్ర కుమారస్వామి బీపీ మండల్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీపీ మండల్ సామాజిక న్యాయానికి మార్గదర్శి, బీసీల హక్కుల సాధనకు చిరస్మరణీయ నాయకుడని పేర్కొన్నారు. మండల్ కమిషన్ సిఫారసులతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు అమలులోకి వచ్చి కోట్లాది మందికి అవకాశాలు కల్పించాయని అన్నారు.విద్య, చైతన్యం, సంఘటిత శక్తి అనే మండల్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని, కుల వివక్ష నిర్మూలనతో సమానత్వ సమాజ నిర్మాణమే ఆయనకు నిజమైన నివాళి అని కుమారస్వామి పిలుపునిచ్చారు.

# మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణను కాపాడుకోవాలి

- తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్



**తొర్రూర్ ,ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణను కాపా డుకోవాలని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ అన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మున్సిపల్ చైర్మన్ శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు.ఈ సందర్భంగా చైర్మన్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తొర్రూరు మున్సిపాలిటీ ఎప్పుడు ముందుంటుందని పచ్చదనమే పట్టణ అభివృద్ధికి నిజమైన గుర్తింపు అని అన్నారు ప్రజల సంక్షేమం మౌలిక వసతుల అభివృద్ధి పర్యావరణ పరిరక్షణ అనే మూడు ప్రధాన లక్ష్యంతో మున్సిపాలిటీ ముందుకు సాగుతుందని తెలిపారు. ప్రతి ఇంట ఒక మొక్క ప్రతి పౌరుడు ఒక సంరక్షుడు అనే సందేశంతో ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించి హరిత తొర్రూరు నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.పర్యావరణ పరిరక్షణకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలనే సంకల్పంతో మొక్కలు మాట్లాడడం జరుగుతుందన్నారు.ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కలను నాటి వాటిని సంరక్షించుకోవాలన్నారు."ప్రతి ఇంటా ఒక మొక్క ప్రతి పౌరుడు ఒక సంరక్షకుడు" అనే సందేశంతో ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించి హరిత తొర్రూరు నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్, పాఠశాల హెచ్ఎం జెల్లా లక్ష్మీనారాయణ,కౌన్సిలర్లు భూసాని జయమ్మ ఉప్పలయ్య, తూర్పాటి రవి, పేర్ల జంపన్న, మాదుగుల భవానీ లత, కిన్నెర కవిత సతీష్, ముద్దసాని సురేష్, కర్నే నాగరాజు, ధారావత్ పద్మ కిషన్, బసనబోయిన ఐలమ్మ,వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్ల ఏర్పాటుతో లోవోల్టేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

**మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

**తిమ్మాపూర్ ఆగస్టు 25(పిసిడబ్ల్యూ న్యూస్):** విద్యుత్ ఉపకేంద్రాల ఏర్పాటుతో లోవోల్టేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామంలో రూ.4.60 కోట్లతో నెలకొల్పిన 33/11 కేవీ సామర్థ్యంగల విద్యుత్ ఉపకేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొగిలిపాలెం, పరిసర గ్రామాల ప్రజలు కొంతకాలంగా ఎదుర్కొంటున్న లోవోల్టేజీ సమస్యను తన దృష్టికి తీసుకురావడంతో విద్యుత్ శాఖ అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. విద్యుత్ సరఫరా సామర్థ్యం పెరిగి, వోల్టేజీ హెచ్చుతగ్గులు తగ్గుతాయని చెప్పారు.లోవోల్టేజీ కారణంగా రైతులు వ్యవసాయ మోటార్లు నడపడంలో, గృహ వినియోగదారులు విద్యుత్ పరికరాలు వినియోగించడంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగిపోతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా



అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ప్రజలకు నిరంతరాయంగా, నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం విద్యుత్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యుత్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ నియోజకవర్గంలోని విద్యుత్ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్యక్రమంలో తిమ్మాపూర్ ఎంపీడీవో ఎన్.రాజీవ్ మల్హోత్ర, విద్యుత్ శాఖ జిల్లా పర్యవేక్షక ఇంజినీర్ రవీందర్, డివిజనల్ ఇంజినీర్ ఎం.తిరుపతి, ఏడీలు



ఎస్ నరేందర్, ఈ.లక్ష్మీపతిరాజు, ఏఈ ఎండీ ఖాసీం, ప్యాక్స్ చైర్మన్ మోరపల్లి రమణారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ చెన్నబోయిన రవి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, మామిడి అనిల్ కుమార్,బుధారపు శ్రీనివాస్, చింతల లక్ష్మారెడ్డి,గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, జొన్నలగడ్డ లింగయ్య, గుంటి మల్లేశం, జావీద్, శ్రీనివాస్ రెడ్డి, వరుకోలు తిరుమల, కాల్వ మధు, మర్రి కోమలత,జక్కుల శ్రీనివాస్,రమేశ్, కిరణ్ కుమార్, జక్కుల కేశవ్, పాకాల మంజుల, పాశం రాజిరెడ్డి, సతీష్ రెడ్డి, మొండయ్య,జనార్ధన్ రావు, వి.మల్లయ్య , రామిరెడ్డి, సూరం శ్రీనివాస్, పెరుక రవీందర్, రాములు యాదవ్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు చందర్ రావు నిరాహార దీక్షకు కరీంనగర్ జిల్లా బిజెపి నేతల సంఘీభావం

**హైదరాబాదులో చేపట్టిన నిరాహార దీక్ష కు తరలి వెళ్లి, దీక్షలో పాల్గొన్న బిజెపి నేతలు, జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం..**

**కరీంనగర్ జిల్లా ఆగస్టు 25(పిసిడబ్ల్యూ న్యూస్):** ఫీజుల బకాయి, బిజెపి లడాయి కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు చేపట్టిన రెండు రోజుల నిరాహార దీక్షకు కరీంనగర్ జిల్లా బిజెపి శ్రేణులు సంపూర్ణ సంఘీభావం తెలిపారు. కరీంనగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు సాయిని మల్లేశం నేతృత్వంలో మంగళవారం రోజున జిల్లాకు చెందిన పలువురు ప్రముఖ నాయకులు రాష్ట్ర అధ్యక్షులను కలిశారు. రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు చేపట్టిన నిరాహార దీక్షకు జిల్లా తరఫున ఘనంగా సంఘీభావం ప్రకటిస్తూ, ఆయనను నేరుగా కలిసి తమ మద్దతును తెలియజేసి నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల విషయంలో మొండివైఖరి వీడి, తక్షణం బకాయిలను విడుదల చేయాలని





డిమాండ్ చేశారు. విద్యార్థులను ఆగం చేసి చెలగాటమాడుతామంటే బిజెపి చూస్తూ ఊరుకోదని , విద్యార్థులకు అండగా నిలిచి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు నేతృత్వంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రావును కలిసిన వారిలో బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం తో పాటుగా పాటు , మాజీ అధ్యక్షులు గంగాడి, రాష్ట్ర నాయకులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,గుర్రాల వెంకట్ రెడ్డి పుప్పాల రఘు , బారి జితేందర్, నరసింహ రాజు, గుంజెటి శివ,విమల్ జి. రమేష్ రాహుల్ ,పి. రమేష్ ,గుర్రం వెంకటేష్, మనోహర్, ఆడిచెర్ల రాజు, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు నేరెడ్ల ప్రవీణ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు సంగా నరేష్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ , కిసాన్ మోర్చా అధ్యక్షుడు మోతే గంగారెడ్డి, మండల అధ్యక్షులు నికేష్ రవీందర్, పరశురామ్ నరేష్ తిరుపతి రాజు కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి లు ఉన్నారు.

# చించోడు ఆసుపత్రిలో వన మహోత్సవ కార్యక్రమం..



**పాల్గొన్న గ్రామ సర్పంచ్ ఆర్.శ్రీనివాస్.,చించోడు వైద్య సిబ్బంది**

**షాద్ నగర్, ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ కిరణ్మయి నిన్న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ప్రభుత్వ ఆవరణ కార్యాలయంలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించాలని తెలియజేశారు. అడిషనల్ కలెక్టర్ కిరణ్మయి ఇచ్చిన ఆదేశాల మేరకు , ఈరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రము చించోడు ఆసుపత్రి ఆవరణలో చించోడు ఆసుపత్రి వైద్య సిబ్బంది ఏర్పాటుచేసిన చెట్లు నాటే కార్యక్రమం ను , చించోడు సర్పంచ్ ఆర్.శ్రీనివాస్ చేతులమీదుగా ప్రారంభించారు. సర్పంచ్ ఆర్. శ్రీనివాస్ మొదట నేరేడు చెట్టు నాటి,ఆ చెట్టుకు నీళ్లు పోశారు.తదుపరి ఎమ్.ఎల్.హెచ్.పి.వైద్యాధికారి డాక్టర్ సంధ్యారాణి నిమ్మచెట్టు నాటి నీరు పోశారు.హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు జామ చెట్టు నాటి నీరు పోశారు. అలా గ్రామ వార్డు మెంబర్లు, విలేజ్ సెక్రటరీ,వైద్య సిబ్బంది అందరూ ఒక్కొక్కరు ఒక చెట్టు ఆస్పత్రి ఆవరణలో నాటారు. ఈరోజు చించోడు ఆసుపత్రి ఆవరణలో జామ చెట్లు,నిమ్మ చెట్లు,నేరడి చెట్లు మొత్తం 12 చెట్లు నాటడం జరిగింది అని హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు తెలియజేశారు. చించోడు సర్పంచ్ రాకల శ్రీనివాస్,వార్డ్ మెంబర్లు ఉమామహేశ్వర్ కుమ్మరి శేఖర్,విలేజ్ సెక్రటరీ జయపాల్ రెడ్డి,ఎం ఎల్ హెచ్ పి వైద్యాధికారులు సంధ్యారాణి,ప్రవీణ,హెల్త్ ఎడ్యుకేటర్ జె .శ్రీనివాసులు,హెల్త్ సూపర్వైజర్ శ్రీ రామ,ల్యాబ్ టెక్నీషియన్ అశోక్ కుమార్, స్టాఫ్ నర్స్ అరుణ,ఏఎన్ఎంలు అనురాధ,పుష్ప,మధువాణి , ఆస్పత్రి కాంటిజెంటు వర్కర్లు మనెమ్మ ,శ్రీనివాస్ మరియు ఆశాలు మొదలుకు వారు పాల్గొన్నారు.

# రెండో టెస్ట్‌లో టీమిండియా పట్టు



## తొలి ఇన్నింగ్స్‌లో 503/9 వద్ద డిక్లేర్డ్

## ముగిసిన మూడో రోజు ఆట..

శ్రీలంకతో రెండో టెస్ట్‌లో టీమిండియా పట్టు బిగించింది. బ్యాటింగ్ తరహాలోనే బౌలింగ్‌లోనూ సత్తా చాటింది. దాంతో మూడో రోజు ఆట ముగిసే సమయానికి శ్రీలంక 83.4 ఓవర్లలో 8 వికెట్లకు 265 పరుగులు చేసింది. క్రీజులో లాహిరు కుమార(8 బ్యాటింగ్)తో పాటు సోనాల్ దినుషా(85 బ్యాటింగ్) ఉన్నాడు. పసిందు సూర్యబండార(133 బంతుల్లో 9 ఫోర్లతో 80) సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. భారత బౌలర్లలో ప్రసిధ్ కృష్ణ(3/47), మానవ్ సుతార్(3/83) మూడేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్, రవీంద్ర జడేజా తలో వికెట్ పడగొట్టారు. అరంగేట్ర స్పిన్నర్ సారాన్ష్ జైన్ ఒక్క వికెట్ తీయలేకపోయాడు. శ్రీలంక ఇంకా 238 పరుగుల వెనుకంజలో ఉంది. నాలుగో రోజు ఆటలో వీలైనంత త్వరగా శ్రీలంకను ఆలౌట్ చేసి భారత్ బ్యాటింగ్‌కు దిగే అవకాశం ఉంది. ఒక సెషన్ పాటు బ్యాటింగ్ చేసి 300 ప్లస్ లక్ష్యాన్ని శ్రీలంక ముందు ఉంచి విజయం కోసం ప్రయత్నించనుంది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 503/9 స్కోర్ వద్ద డిక్లేర్డ్ చేసిన సంగతి తెలిసిందే. 8/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను కొనసాగించిన శ్రీలంకకు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. కామిల్ మిషారా(19)ను ప్రసిధ్ కృష్ణ ఔట్ చేయగా.. కామిందు మెండీస్‌తో కలిసి పసిందు సూర్య బండార ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. ఈ క్రమంలో అతను 76 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 87 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో పాతుకుపోయిన ఈ జోడీని ప్రసిధ్ కృష్ణ విడదీసాడు. కామిందు మెండీస్(32)ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో శ్రీలంక 130/4 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. ఈ సమయంలో వర్షం అంతరాయం కలిగించడంతో రెండో సెషన్ ఆలస్యంగా ప్రారంభమైంది. సెకండ్ సెషన్ ఆరంభంలోనే ధనంజయ డిసిల్వా(8)ను మానవ్ సుతార్ పెవిలియన్ చేర్చాడు. దాంతో శ్రీలంక 137 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ పరిస్థితుల్లో సోనాల్ దినుషాతో కలిసి పసిందు జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. సెంచరీ దిశగా సాగిన పసిందును జడేజా క్లీన్ బౌల్డ్ చేశాడు. ఆ వెంటనే నిరోషన్ డిక్‌వెల్లా(0)ను సిరాజ్ డకౌట్‌గా పెవిలియన్ చేర్చాడు. కేశర నువాంతతో కలిసి సోనాల్ దినుషా పోరాడాడు. తొలి టెస్ట్ ఫామ్‌ను కొనసాగిస్తూ.. 82 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దాంతో శ్రీలంక 216/7 స్కోర్‌తో టీ బ్రేక్‌కు వెళ్లింది. ఆఖరి సెషన్‌లోనూ ఈ జోడీ ఆచితూచి ఆడింది. 57 పరుగుల భాగస్వామ్యంతో ప్రమాదకరంగా మారిన ఈ జోడీని మానవ్ సుతార్ విడదీసాడు. ఈ వికెట్‌తో 20 వికెట్ల మైలురాయి అందుకున్నాడు. లాహిరు కుమారా ఆచితూచి ఆడగా.. సోనాల్ దినుషా తనదైన శైలిలో బ్యాటింగ్ చేశాడు. మరో వికెట్ పడకుండా ఈ ఇద్దరూ జాగ్రత్త పడటంతో శ్రీలంక 265/8 స్కోర్ వద్ద మూడో రోజు ఆటను ముగించింది.

# చరిత్ర సృష్టించిన ధ్రువ్ జురెల్..




టీమిండియా యువ వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ ధ్రువ్ జురెల్ చరిత్ర సృష్టించాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ) చరిత్రలో విదేశీ గడ్డపై ఏడు అంత కంటే తక్కువ స్థానంలో ఆడి అత్యధిక పరుగులు చేసిన తొలి భారత బ్యాటర్‌గా నిలిచాడు. అంతేకాకుండా శ్రీలంక గడ్డపై ఏడో స్థానంలో వచ్చి సెంచరీ చేసిన తొలి భారత బ్యాటర్‌గా కూడా గుర్తింపు పొందాడు. కొలంబో వేదికగా శ్రీలంకతో జరుగుతున్న రెండో టెస్ట్‌లో ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన ధ్రువ్ జురెల్ (177 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో 115 నాటౌట్) అజేయ శతకంతో రాణించిన సంగతి తెలిసిందే. ఈ సెంచరీతో ధ్రువ్ జురెల్ తన పేరిట పలు రికార్డ్‌లను లిఖించుకున్నాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ చరిత్రలోనే విదేశాల్లో జరిగిన టెస్ట్‌ల్లో ఏడు లేదా అంతకంటే తక్కువ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి సెంచరీ బాదిన మూడో భారత బ్యాటర్ ధ్రువ్ జురెల్. అతని కంటే ముందు రవీంద్ర జడేజా, నితీష్ కుమార్ రెడ్డి ఈ ఫీట్ సాధించారు. 2024లో ఆస్ట్రేలియా గడ్డపై జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో మెల్‌బోర్న్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో 8వ స్థానంలో బ్యాటింగ్ చేసిన నితీష్ కుమార్ రెడ్డి 114 పరుగులు చేశాడు. 2022లో ఇంగ్లండ్‌తో జరిగిన బర్మింగ్‌హామ్ టెస్ట్‌లో ఏడో స్థానంలో బ్యాటింగ్ చేసిన రవీంద్ర జడేజా 104 పరుగులు చేశాడు. తాజాగా ధ్రువ్ జురెల్ 115 పరుగులతో అజేయంగా నిలిచి ఈ ఇద్దర్ని వెనక్కి నెట్టి ఏడు లేదా అంతకంటే తక్కువ స్థానాల్లో బ్యాటింగ్ చేసి అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా గుర్తింపు పొందాడు. ఓవరాల్‌గా ఈ ఫీట్ సాధించిన 9వ బ్యాటర్‌గా జురెల్ నిలిచాడు. ఈ జాబితాలో రిషభ్ పంత్(159) అగ్రస్థానంలో ఉన్నాడు. శ్రీలంకతో టెస్ట్‌ల్లో సెంచరీ బాదిన నాలుగో భారత వికెట్ కీపర్ కమ్, ఏడో బ్యాటర్‌గా కూడా ధ్రువ్ జురెల్ నిలిచాడు. అతని కంటే ముందు శ్రీలంకపై కపిల్ దేవ్, ధోనీ, రవీంద్ర జడేజా ఈ ఫీట్ సాధించారు. అయితే శ్రీలంక గడ్డపై సెంచరీబాదిన తొలి నెంబర్ 7 భారత బ్యాటర్‌గా ధ్రువ్ జురెల్ గుర్తింపు పొందాడు.

# మండల్ స్ఫూర్తితో బిసిలు స్వతంత్ర రాజకీయ శక్తిగా ఎదగాలి

**● ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ ● హనుమకొండలో బి.పి మండల్ 108వ జయంతి**




**హనుమకొండ,ఆగష్టు25(పిసిడబ్ల్యూ న్యూస్):**ఇతర వెనుకబడిన వర్గాలు (ఒబిసి) ల సుదీర్ఘ పోరాటం వల్ల నియమించబడిన మండల్ కమీషన్ నివేదికను బి.సి ల అభివృద్ధికి మేలు చేసే విధంగా అందించిన బి.పి మండల్ (బ్రిందేశ్వర్ ప్రసాద్ మండల్) స్పూర్తితో బి.సి లు స్వతంత్ర రాజకీయ శక్తిగా ఎదగాలని ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ అన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్ లో మంగళవారం జరిగిన బి.పి మండల్ 108 వ జయంతికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బి.సి నాయకుల పోరాటం వల్ల నియమించబడిన బి.పి మండల్ ఎంతో శ్రమకోర్చి నివేదికలో 40 అభివృద్ధి సూచనలు పొందుపరచి 40 ఏండ్లు కావస్తున్నా ఆ అంశాల అమలు పట్ల ఈ దేశ పాలకులు ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. మండల్ నివేదికలోని అంశాల అమలు కోసం ఐక్య ఉద్యమాలు చేయాల్సిన అవసరముందని అన్నారు. 1980 లో సమర్పించిన బి.పి మండల్ కమీషన్ నివేదికను 1990 లో ఆనాటి ప్రధాని వి.పి సింగ్ అమలు చేయడానికి పార్లమెంటులో ప్రకటించగానే దేశంలోని రాజకీయ పార్టీలన్నీ ఒకటే గగ్గోలు పెట్టాయని ఆనాటి బిజెపి పార్టీ మద్దతు ఉపసంహరించుకుని వి.పి సింగ్ ప్రభుత్వాన్ని కూలదోసిందని, ఆనాటి నుండి నేటి వరకు బిజెపి ప్రభుత్వం బి.సి లకు వ్యతిరేకంగానే పాలన చేస్తుందని అన్నారు. ఇండియా జనాభాలో 60 శాతం పైగానున్న బి.సి సమాజం ఆది మానవుడి నుండి ఆధునిక మానవ సమాజం వరకు ఎన్నో ఆవిష్కరణలు చేసి అన్ని రంగాల్లో సేవలు అందించి స్వాభిమానంతో జీవించిన బి.సి లు నేడు బతకలేక బలిదానాలు చేసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి.సి ఇంటలెక్టువల్ ఫోరం రాష్ట్ర నాయకులు డాక్టర్ కూరపాటి రమేష్ మాట్లాడుతూ భారతదేశంలో విద్యా, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లకు వంద సంవత్సరాలకు పైనే చరిత్ర ఉందని, స్వాతంత్రానికి పూర్వమే బ్రిటిష్ పాలనలో కొన్ని ప్రాంతాల్లో, కొన్ని స్వదేశీ సంస్థానాల్లో రిజర్వేషన్లు ఉండేవి. భారత రాజ్యాంగానికి మొట్టమొదటి సవరణ రిజర్వేషన్లకు రాజ్యాంగ బద్ధత కల్పించడం కోసమే చేయబడిందంటే వెనుకబడిన వర్గాల రిజర్వేషన్ల ప్రాముఖ్యత ఎంతో అర్థం చేసుకోవాలి. రిజర్వేషన్లు రాజ్యాంగంలోని సమానత్వ సూత్రాలకు (ఆర్టికల్ 15౹16) వ్యతిరేకమని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. సుప్రీంకోర్టు తీర్పు వ్యతిరేకంగా వెనుకబడిన వర్గాల రిజర్వేషన్లకు మద్దతుగా పెరియార్ చేసిన ఉద్యమంతో 1951 లో పార్లమెంటు లో మొట్టమొదటి రాజ్యాంగ సవరణ చేపట్టి ఆర్టికల్ 15 కు క్లాజు 4 ను చేర్చి ప్రభుత్వం సామాజికంగాను, విద్యా పరంగానూ వెనుకబడిన వర్గాల కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించవచ్చని ఆ క్లాజులో పేర్కొన్నారు. రాజ్యాంగ సవరణ జరిగి 75 ఏండ్లు దాటినా, మండల్ కమీషన్ నివేదిక ఇచ్చి 40 ఏండ్లు దాటినా బి.సి ల బతుకులు మారలేదని దేశాన్ని పాలించే ఆధిపత్య దోపిడి కులాల పాలకులే దీనికి కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆల్ ఇండియా ఒబిసి జాక్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు తాడిశెట్టి క్రాంతికుమార్ మాట్లాడుతూ బి.పి మండల్ నీతి నిజాయితీకి మారు పేరుగా నిలిచారని, ఆగస్టు 25, 1918 లో బీహార్ రాష్ట్రం మధేపూర్ జిల్లా మోరో గ్రామంలో రాస్ బీహారీ లాల్ మండల్ జమీందారి కుటుంబంలో జన్మించిన బి.పి మండల్ 23 ఏటనే జిల్లా కౌన్సిల్ కు ఎన్నికయ్యారు. జీతం తీసుకోకుండా జుడిషియల్ మేజిస్టేట్ గా పనిచేశారు. 1952 మొదటిసారిగా శాసనసభకు ఎన్నికైన మండల్ ఆరోగ్య శాఖ మంత్రిగా, ఎం.పి గా పనిచేశారు. రామ్ మనోహర్ లోహియా నాయకత్వంలో పనిచేసిన మండల్ 1967 లో బీహార్ లో జరిగిన ఎన్నికల్లో 69 మంది ఎమ్మెల్యేలను గెలిపించి ఫిబ్రవరి 1968 లో బీహార్ ముఖ్యమంత్రిగా పదవి చేపట్టారు. బయట నుండి మద్దతునిచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకుల అవినీతిపై విచారణ జరిగితే ఆ విచారణ బుట్టదాకలు చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల్ పై ఒత్తిడి చేసింది. అయినా నిజాయితీగా కాంగ్రెస్ అవినీతి నాయకులపై చర్య తీసుకున్నారు. దాంతో కాంగ్రెస్ మద్దతు ఉపసంహరించుకోవడంతో ప్రభుత్వం కూలిపోయింది తన ప్రభుత్వం కూలిపోతుందని తెలిసిన నీతికోసం నిలబడిన నాయకుడు బి.పి. మండల్ 1974 లో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి లోక్ నాయక్ జయప్రకాష్ నాయకత్వంలో అవినీతి వ్యతిరేక ఉద్యమంలో పాల్గొని 1977 లో జనతా పార్టీ తరుపున లోకసభకు ఎన్నికయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాది రాచకొండ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి రెండు బి.సి వ్యతిరేక పార్టీలేనని, అన్నిపార్టీల కన్నాఎక్కువ కాలం దేశాన్ని పాలించిన కాంగ్రెస్, గత 12 ఏండ్లుగా పాలిస్తున్న బిజెపి బి.సి లకు వ్యతిరేక పార్టీలే. కాంగ్రెస్ అధికారంలో ఉన్నపుడు బి.సి జనగణన చేయనప్పుడు ప్రతిపక్షంలో ఉన్న బిజెపి తాము అధికారంలోకి వస్తె ఒబిసి జనగణన చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒబిసి జనగణన సాధ్యం కాదని నిస్సిగ్గుగా చెప్పి దేశంలోని 80 కోట్ల ఒబిసి లకు మోసం చేసింది. పూర్వ కాంగ్రెస్ పాలకులు ఒబిసి ల సమస్యలను సరిగా అర్థం చేసుకోకుండా ఒబిసి లకు అన్యాయం చేసిందని, ఇకముందు ఒబిసి లకు న్యాయం చేస్తామని, కుల జనగణన సామాజికన్యాయానికి ఎక్స్ రే లాంటిదని కాంగ్రెస్ అధికారంలోకి వస్తె కుల జనగణన జరిపి రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తామని రాహుల్ గాంధీ ప్రకటించారు. తెలంగాణ ఎన్నికల ముందు పెద్ద బహిరంగ సభ పెట్టి స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించి మూడు ఏండ్లు కావస్తున్నా దిక్కు లేని స్థితి అని 42 శాతం రిజర్వేషన్లకు ఉన్న రాజ్యాంగపర అడ్డంకులను తొలగించడంలో కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం శూన్యమని అన్నారు. వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ బి.సి ల సమస్యల సాధన కోసం, బి.సి జనగణన కోసం, బి.సి లకు విద్య, ఉద్యోగ, చట్టసభల్లో బి.సి లకు రిజర్వేషన్ల కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు జరుగుతున్నాయని అన్నారు. రాజ్యాధికారం ద్వారానే బి.సి లకు విముక్తి జరుగుతుందని అన్నారు. ఈ క్రమంలో కులాలుగా విడగొట్టబడిన బి.సి లు ఏకమై పార్టీలకు, సంఘాలకు అతీతంగా ఐక్యమై బి.పి మండల్ ఆదర్శంగా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.సి.ఐ.ఎఫ్ రాష్ట్ర నాయకులు డాక్టర్ కూరపాటి రమేష్, ఐ ఎల్ పి ఎ రాష్ట్ర నాయకులు న్యాయవాది జన్ను పద్మ, అసంఘటిత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు నలిగింటి చంద్రమౌళి, ఆల్ ఇండియా ఒబిసి జాక్ నాయకులు తాడిశెట్టి క్రాంతి కుమార్, జల్లెల కృష్ణమూర్తి, సద్గుణ, తాడిశెట్టి కార్తీక్, గొల్లపల్లి, వీరస్వామి, రాచకొండ ప్రవీణ్ కుమార్, మడేల్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.



# దేశ విభజన నేపథ్యంలో
# బట్వారా 1947




### పేలవ ప్రదర్శనతో ఆకట్టులోకపోయిన చిత్రం

సన్నీ డియోల్ హీరోగా దేశ విభజన గాథ నేపథ్యంలో ఆమిర్ ఖాన్ నిర్మించిన 'బట్వారా 1947' చిత్రం ఆగస్ట్ 14న విడుదలైంది. ఈ సినిమా బాక్సాఫీస్ బరిలో చాలా పేలవమైన ప్రభావాన్ని చూపించింది. దీనికి ముందు ఇదే తరహాలో వచ్చిన 'మై వాపస్ ఆవుంగా' దీనికంటే బెటర్ గా పెర్ఫార్మ్ చేసిందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. 'బట్వారా' చిత్రంతో ఆమిర్ ఖాన్‌కు దాదాపు 90 కోట్ల నష్టం వచ్చిందని అంచనా వేస్తున్నారు. అయితే ఇప్పుడీ సినిమా ఓటీటీ డీల్ సందిగ్ధంలో పడింది. నిజానికి సినిమా రిలీజ్ కు ముందు ఓ ప్రముఖ ఓటీటీ సంస్థ రూ. 125 కోట్లను ఆఫర్ చేసిందట. కానీ అప్పుడు అందుకు ఆమిర్ ఖాన్ అంగీకరించలేదని తెలిసింది. ఇప్పుడు సినిమా విడుదలై పరాజయం పాలు కావడంతో ఏ ఓటీటీ ప్లాట్ ఫామ్ కూడా దీని హక్కులపై ఆసక్తి చూపడం లేదట. 'బట్వారా' సినిమా విడుదలకు ముందే ఓటీటీ డీల్ కుదర్చుకోమని, ఆ కారణంగా ఆర్థికంగా ఉపయోగపడుతుందని ఆమిర్‌కు సన్నీడియోల్ చెప్పినట్టు వార్తలు వచ్చాయి. అయితే ఆయన దానిని ఖండించారు. తమ మధ్య ఓటీటీ డీల్‌కు సంబంధించి ఎలాంటి చర్చ జరగలేదని ఆయన అన్నారు. 'బట్వారా' సినిమా విషయంలో తాను గర్వం పడుతుంటానని, బాక్సాఫీస్ ఫలితాలు సినిమా క్వాలిటీని ప్రతిఫలించవని ఆయన తెలిపారు. తన తండ్రి కెరీర్ లో హృషికేశ్ ముఖర్జీ తీసిన 'సత్యకామ్' ఉత్తమ చిత్రంగా తాను భావిస్తానని, కాని ఆ సినిమా బాక్సాఫీస్ దగ్గర భారీ పరాజయాన్ని చవిచూసిందని సన్నీ డియోల్ చెప్పారు. అయితే 'బట్వారా' నష్టాలు రాబోయే రోజుల్లో భర్తీ అవుతాయనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

C i n e m a   M a d n e s s





## తెలుగులో విడుదలవుతున్న 'బెత్లెహెమ్ కుటుంబ యూనిట్'

మలయాళ సినీ పరిశ్రమలో సంచలన విజయాలను నమోదు చేస్తూ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న సరికొత్త ఫీల్-గుడ్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'బెత్లెహెమ్ కుటుంబ యూనిట్' ఇప్పుడు తెలుగు ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. 'బెత్లెహెమ్ కుటుంబ యూనిట్' అనే పేరుతో రాబోతున్న ఈ సినిమాను టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఘనంగా విడుదల చేయబోతుంది.యువ కథానాయకుడు నివిన్ పౌలి హీరోగా, సెన్సేషనల్ నటి మమితా బైజు నాయికగా నటించిన ఈ చిత్రానికి గిరీష్ ఎ.డి. దర్శకత్వం వహించారు. కేరళలో ఓణం కానుకగా విడుదలైన ఈ సినిమా అంచనాలకు మించి భారీ వసూళ్లను రాబట్టడమే కాకుండా, ప్రేక్షకుల నుంచి ప్రశంసల వర్షాన్ని అందుకుంది. ముఖ్యంగా నివిన్ పౌలి నటన మరియు మమితా బైజుతో ఆయన ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ ప్రేక్షకులను ఎంతగానో కట్టుపడేసింది. ఇక 'ప్రేమలు' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు అత్యంత దగ్గరైన మమితా బైజు నటిస్తున్న మరో చిత్రం కావడంతో టాలీవుడ్‌లోనూ ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. భావనా స్టూడియోస్ నిర్మాణంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని ఫ్యూచర్ రన్-అప్ సహకారంతో మైత్రీ రిలీజ్ సంస్థ తెలుగు ప్రేక్షకులకు అందిస్తోంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం సెప్టెంబర్ 4న థియేటర్లలో విడుదల కానుంది. మలయాళంలో తిరుగులేని విజయం సాధించిన ఈ చిత్రం తెలుగు ప్రేక్షకులను కూడా కచ్చితంగా అలరిస్తుందని చిత్రయూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.

## ఇరుముడికి ఫ్యామిలీ ఆడియెన్స్ బ్రహ్మరథం

### - కలెక్షన్లలో వందకోట్ల క్లబ్బుకు చేరిన మూవీ

మాస్ మహారాజా రవితేజ హీరోగా, దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కించిన తాజా చిత్రం 'ఇరుముడి' బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. విడుదలైన తొలి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈ సినిమా కలెక్షన్ల పరంగా సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రం కేవలం నాలుగు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల గ్రాస్ మార్క్‌ను అందుకుంది. రవితేజ కెరీర్‌లో అత్యంత వేగంగా రూ.100 కోట్ల గ్రాస్ క్లబ్‌లో చేరిన చిత్రంగా 'ఇరుముడి' నిలిచింది. చాలా కాలంగా ఒక భారీ కమర్షియల్ హిట్ కోసం ఎదురుచూస్తున్న రవితేజకు ఈ చిత్రం కెరీర్‌లోనే ప్రత్యేకమైన విజయాన్ని అందించిందని అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు.సాధారణంగా వీకెండ్ ముగిసిన తర్వాత వచ్చే మొదటి సోమవారం చాలా సినిమాల బుకింగ్స్, ఆక్యుపెన్సీలు తగ్గడం సహజం. కానీ 'ఇరుముడి' విషయంలో మాత్రం పరిస్థితి భిన్నంగా కనిపించింది. విడుదలైన నాలుగో రోజు కూడా సినిమా బుకింగ్స్ బలంగా కొనసాగడంతో ట్రేడ్ వర్గాలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాయి. మొదటి రోజు స్థాయికి దగ్గరగా బుకింగ్స్ నమోదవడం 'ఇరుముడి'పై ప్రేక్షకుల్లో ఉన్న క్రేజ్‌ను తెలియజేస్తోంది. రీజినల్ సినిమాల్లో ఫస్ట్ మండే బుకింగ్స్ పరంగా కూడా ఈ చిత్రం కొత్త రికార్డులు నమోదు చేసినట్లు తెలుస్తోంది. 'ఇరుముడి' హవా టికెట్ సేల్స్‌లోనూ స్పష్టంగా కనిపిస్తోంది.



### ఏకి పడేసిన నటి, ఎంపి కంగనా రనౌత్

కృతి సనన్ ఇటీవల నటించిన ఓ యాడ్ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. దీనిపై ఇప్పటికే నెట్టింట విమర్శలు రాగా.. బాలీవుడ్ నటి, ఎంపీ కంగనా రనౌత్ తాజాగా మండిపడ్డారు. రక్షా బంధన్ అంటే ప్రతి సోదరికీ ఎంతో ప్రత్యేకమైన రోజు. అంత గొప్ప సమయంలో హుందాగా కనిపించాలి. ఈ సాంప్రదాయ పండగకు సంబంధించిన ప్రకటనలో ఇలాంటి దుస్తులా ధరించేది. ఈ రోజుల్లో మహిళలకు లెహంగాలు, జీన్స్, సల్వార్ కమీజ్, చీరలు, పంజాబీ డ్రెస్‌లు.. ఇన్ని రకాలు ఉన్నాయి. ఇన్ని ఉన్నా.. ఇలాంటి బికినీ ధరించి రాఖీ ఎందుకు కడతారు?. ఈ యాడ్ చేసిన స్టైలిష్ట్‌కు ఈ ఆప్షన్లు కనిపించలేదా? ఈ యాడ్ ఉద్దేశపూర్వకంగా చేసినట్లుంది. చాలా అసహ్యంగా కనిపిస్తోందని తన ఇన్‌స్టాలో రాసుకొచ్చారు. ఇటీవల విడుదలైన ఈ యాడ్‌పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. సోషల్ మీడియా వేదికగా కృతిని ట్రోల్ చేస్తున్నారు. డ్రెస్‌తో పాటు.. ఈ యాడ్‌లో పెంపుడు కుక్కకు రాఖీ కడుతూ కృతి కనిపించడంతో విమర్శలు మరింత ఎక్కువయ్యాయి. ఈ యాడ్‌పై ఇప్పటి వరకూ యాజమాన్యం, కృతి సనన్ స్పందించలేదు.




### బికినీలో కృతిసనన్ రక్షాబంధన్ సెలబ్రేషన్స్

## నటనను నీ నుంచి నేర్చుకోవాల్సిందే

### - బేబీ నక్షత్రకు నటుడు ధనుష్ ప్రశంసలు

'ఇరుముడి' చిత్రం ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ అందుకుంటోంది. ముఖ్యంగా సినిమాలోని కథ, భావోద్వేగ సన్నివేశాలు, నటీనటుల ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ సినిమాలో రవితేజ నటనతో పాటు ఆయన కుమార్తె పాత్రలో నటించిన బాలనటి బేబీ నక్షత్ర నటనకు విశేష ప్రశంసలు దక్కుతున్నాయి. తండ్రి-కూతుళ్ల మధ్య ఉండే అనుబంధాన్ని తెరపై ఎంతో భావోద్వేగంగా చూపించడంలో ఈ ఇద్దరి నటన కీలక పాత్ర పోషించిందని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. 'ఇరుముడి' సక్సెస్ మీట్ తర్వాత దర్శకుడు శివ నిర్వాణ బేబీ నక్షత్రకు ఒక ప్రత్యేకమైన సర్‌ప్రైజ్ ఇచ్చారు. జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ నటుడు ధనుష్‌తో నక్షత్రకు వీడియో కాల్ ఏర్పాటు చేశారు. సినిమాలో ఆమె నటనను చూసిన ధనుష్ చిన్నారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ వీడియో కాల్‌లో ధనుష్ మాట్లాడిన మాటలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నక్షత్ర నటనను ప్రశంసిస్తూ, ఎప్పుడైనా ఇద్దరం కలిసినప్పుడు 'నేను నీ దగ్గర నటన నేర్చుకోవాలి' అంటూ సరదాగా చెప్పారు.. ఒక స్టార్ హీరో, జాతీయ అవార్డు విజేత నుంచి ఇలాంటి ప్రశంసలు రావడంతో నక్షత్ర ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.ధనుష్‌తో జరిగిన ఈ ప్రత్యేక సంభాషణను బేబీ నక్షత్ర తన ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. దీంతో ఈ వీడియో నెటిజన్ల దృష్టిని ఆకర్షించి వైరల్‌గా మారింది.



## నేడు విడుదలవుతున్న టాక్సిక్

### - టిక్కెట్ రేట్ల పెంపునకు తెలంగాణలో అనుమతి

కన్నడ రాకింగ్ స్టార్ యశ్ హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్' ఆగస్టు 26 ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న తరుణంలో, తెలంగాణ ప్రభుత్వం సినిమా టికెట్ ధరలను పెంచుకునేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు హోమ్ శాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సింగిల్ స్క్రీన్ థియేటర్లలో జీఎస్టీతో కలుపుకుని రూ. 50, అలాగే మల్టీప్లెక్స్‌లు మరియు స్పెషల్ థియేటర్లలో రూ. 100 వరకు అదనంగా టికెట్ ధరలను పెంచుకోవడానికి అనుమతిని ఇచ్చారు. పెంచిన ధరలు సినిమా విడుదలైన రోజు నుంచి సెప్టెంబర్ 4 వరకు పది రోజుల పాటు అమలులో ఉంటాయి. అలాగే ఈ పది రోజుల పాటు రోజుకు అదనంగా ఒక షోతో కలుపుకుని మొత్తం 5 షోలు ప్రదర్శించుకోవడానికి ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. ధరల పెంపుతో పాటు మరికొన్ని కీలక నిబంధనలను కూడా ఖరారు చేసింది. సినీ కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అకౌంట్‌కు నిర్మాణ సంస్థ 'కేవీఎన్-మాన్స్టర్ మైండ్ క్రియేషన్స్ ఎల్ఎల్‌పీ' తక్షణమే రూ. 1 కోటి విరాళంగా అందించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిధులను పూర్తిగా సినీ కార్మికుల సంక్షేమం కోసం మాత్రమే ఖర్చు చేయనున్నారు. అలాగే, సినిమా ప్రదర్శన సమయంలో మాదకద్రవ్యాలు, నార్కోటిక్స్ మరియు సైబర్ క్రైమ్ వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు, ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించే ప్రత్యేక ప్రకటనలను తప్పనిసరిగా ప్రదర్శించాలని థియేటర్ల యాజమాన్యాలను ప్రభుత్వం ఆదేశించింది. ఈ నిబంధనలన్నీ ఎలాంటి లోపాలు లేకుండా కచ్చితంగా అమలయ్యేలా పర్యవేక్షించే బాధ్యతను జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు మరియు సినిమా లైసెన్సింగ్ అధికారులకు అప్పగించారు.

